నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 32°
కనిష్ఠం 13°

కరీంనగర్

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntkarimnagar.com పేజీలు : 20

జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి

- మిగిలింది 7.70 శాతం మాత్రమే
- సిద్ధమవుతున్న మ్యాన్యువల్ పహణీలు
- ప్రభుత్వ ఆదేశాలు రాగానే ఆన్‌లైన్‌లో నమోదు
- 26 నుంచి ఈపాస్ పుస్తకాలు పంపిణీ చేసే అవకాశం
- జిల్లాలో సత్ఫలితాలు సాధించిన రెవెన్యూ శాఖ

మొదటి దశ 92.30 శాతం!

జమ్మికుంట మండలంలో భూసర్వే రికార్డుల ప్రక్షాళనలో అధికారులు (ఫైల్)



జిల్లాలో రెవెన్యూ గ్రామాలు	: 210
ముంపునకు గురైనవి	: 4
భూప్రక్షాళన గ్రామాలు	: 206
పని చేసిన రెవెన్యూ బృందాలు	: 46
మొత్తం సర్వే నంబర్లు	: 2,86,624
రికార్డులు శుద్ధిచేసినవి	: 2,62,826
మిగిలిన సర్వే నంబర్లు	: 23,798
జిల్లాలో మొత్తం ఖాతాల సంఖ్య	: 2,41,339
శుద్ధిచేసిన ఖాతాల సంఖ్య	: 2,09,810
మిగిలిన ఖాతాల సంఖ్య	: 31,529
మొత్తం భూములు	: 5,10,460.29 ఎకరాలు
పరిష్కారమైనవి	: 4,71,193.12 ఎకరాలు
ఇందులో వ్యవసాయ భూములు	: 3,76,850.21 ఎకరాలు
వ్యవసాయేతర భూములు	: 38,527.31 ఎకరాలు
ప్రభుత్వ సంస్థల పరిధిలో ఉన్న భూమి	: 55,814.38 ఎకరాలు
ఇంకా పరిష్కరించాల్సిన భూమి	: 39,267.17 ఎకరాలు

కొత్తపల్లి మండలం రేకుర్తిలో పహాణీలు అందజేస్తున్న సర్పంచ్ నందెల్లి పద్మ (ఫైల్)



... వివరాలు 5లో

భూ వివాదాల్లేని తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన జిల్లాలో విజయవంతమైంది. గత సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు 206 రెవెన్యూ గ్రామాల్లో మొదటి దశ 92.30 శాతం పూర్తి చేసిన రెవెన్యూశాఖ, మిగిలిన 7.70 శాతాన్ని పార్ట్ బీలో చేర్చింది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే దీనిని రెండో దశలో పరిష్కరించనుండగా, ప్రక్షాళన పూర్తి నివేదికను ఇప్పటికే ప్రభుత్వానికి అందించింది.

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ



కరీంనగర్: మానేరుకు హారతి ఇస్తున్న మంత్రి ఈటల, ఎంపీ వినోద్, ఎమ్మెల్యే రసమయి, పక్కన ఎమ్మెల్యే గంగుల, ఎమ్మెల్సీ నారదాసు తదితరులు

చుక్క నీరూ వృథా చేయద్దు

- పొదుపుగా వాడుకోవాలి
- చివరి ఆయకట్టుకూ అందేలా సహకరించాలి
- రైతుల కళ్లల్లో ఆనందమే సీఎం కేసీఆర్ లక్ష్యం
- మంత్రి ఈటల రాజేందర్
- ఎల్‌ఎండీ నుంచి దిగువకు నీటి విడుదల

20

సావిత్రీబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి

- జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ
- జడ్పీలో ఘనంగా మొదటి మహిళా ఉపాధ్యాయురాలి జయంతి వేడుకలు
- హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి



కరీంనగర్: సావిత్రీబాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు, తదితరులు


4

స్పర్శాక్షర ప్రదాత!

- చూపులేని వారికి 'చుక్కా'ని.. 'బ్రెయిలీ' లిపి
- నేడు లూయిస్ జయంతి


'సర్వేంద్రియానాం నయనం ప్రధానం''.. అంటారు. కనులు లేకుంటే జీవితమే చీకటిమయం. అలాంటి చూపు లేని వారి బతుకుల్లో వెలుగులు నింపేందుకు 'లూయిస్ బ్రెయిలీ' చేసిన కృషి అనిర్వచనీయం. అంధులకు అక్షరాలు సృష్టించి వారి అభ్యున్నతికి బాటలు వేసిన 'స్పర్శాక్షర ప్రదాత' జయంతి నేడు.





బ్రెయిలీ లిపి

జగిత్యాల, నమస్తే తెలంగాణ: 1809 జనవరి 4న ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌కు 20 కిలోమీటర్ల దూరంలోని క్రూపే గ్రామంలో లూయిస్ బ్రెయిలీ జన్మించారు. మూడేళ్ల వయస్సులోనే చూపు కోల్పోయినా గ్రామంలోని పాఠశాలలకు వెళ్లి చదువుకున్నారు. బ్రెయిలీకి ఆయన తండ్రి చిన్నచిన్న మేకులను చెక్కలపై అక్షరాల ఆకారంలో పేర్చి నేర్పించేవాడు. ఆ మేకులను వేళ్లతో తడుముతూ బ్రెయిలీ అక్షరాలు నేర్చుకోవడం మొదలు పెట్టాడు. ఆ తర్వాత వలంటీన్ హవే అనే వ్యక్తి ప్రపంచంలోనే తొలిసారి అంధుల ప్రత్యేక పాఠశాలలను పారిస్‌లో స్థాపించడంతో బ్రెయిలీ అందులో చేరాడు. అక్షరాలను చేతితో తడిమి గుర్తుపట్టేలా ఈ పాఠశాలలో సౌకర్యం ఉండేది. ఈ విధానాన్ని 'లైన్‌టైప్' అని పిలుస్తారు. బ్రెయిలీ చదువుకుంటూనే 17 ఏళ్లకే ప్రొఫెసర్‌గా అదే పాఠశాలలో నియమితుడై అంధులు చదవగల, రాయగల ప్రత్యేక లిపి కోసం కృషి చేశాడు. ఉద్యోగ విరమణ చేసిన చార్లెస్ బార్బియర్ రూపొందించిన 12 చుక్కల లిపి మరీ పెద్దగా ఉండి చేతి వేళ్ల మొనలతో తడిమి చూడడం కష్టం కావడంతో లూయిస్ కొత్త లిపి కోసం యత్నించాడు. 12 చుక్కలను ఆరు చుక్కలకు కుదించాడు. పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రుళ్లు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీ కోసం కష్టపడ్డాడు. అంధులకు పుస్తకాలను ముద్రించేందుకు అప్పటివరకు ఉన్న విధానాలు బ్రెయిలీకి లోపభూయిష్టంగా కనిపించాయి. అంధులకు కనిపించే అవకాశం లేదు కనుక, ఈ విధానం స్పర్శపై ఎక్కువ ఆధారపడి ఉండాలని భావించాడు. అక్షరాలు నున్నగా కాకుండా చుక్కలు చుక్కలుగా ఉబ్బెత్తుగా ఉంటే స్పర్శద్వారా తెలుస్తుందని గ్రహించాడు. ఫ్రాన్స్‌కు చెందిన సైనికాధికారి సైతం అప్పట్లో చీకట్లో కూడా తన సైనికులు చదవగలిగే 12 చుక్కలతో ఓ లిపిని తయారు చేశాడు. వాటిని బ్రెయిలీ 6 చుక్కలకు కుదించి అక్షరాలను, పదాలను, అంకెలను సంగీతం కోసం గుర్తులను తయారు చేశాడు. మొత్తానికి 1832లో బ్రెయిలీ కొత్త లిపిని తయారు చేసి దానికి అధికారిక గుర్తింపు కోసం ఎంతగానో కష్టపడ్డాడు. ఇలా నిరంతరం శ్రమించిన బ్రెయిలీ క్షయవ్యాధికి గురై 1851, జనవరి 6న కన్నుమూశాడు. ఆయన చనిపోయిన వందేళ్లకు ఫ్రాన్స్ దేశం బ్రెయిలీ లిపిని అధికారికంగా గుర్తించింది. ప్రపంచంలోని అన్ని దేశాలల్లో ప్రస్తుతం అంధులు చదువునేందుకు బ్రెయిలీ లిపినే ఉపయోగిస్తున్నారు. మన దేశంలో 1939లో ఈ లిపి పంజాబ్‌లో ప్రారంభమై తర్వాత మనరాష్ట్రానికి వచ్చింది. బ్రెయిలీ కనుగొన్న 'చుక్కల భాష'నే చుక్కానిగా చేసుకొని ఎందరో అంధులు విద్యాభ్యాసం చేయగలుగుతున్నారు. కళ్ల లేకపోయినా స్పర్శతో అక్షరాలను చదువుతూ పట్టుదల, సాధనతో లక్ష్యాన్ని సాధించవచ్చని నిరూపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర రంగాల్లో ఉన్నతంగా స్థిరపడుతూ సాధారణ వ్యక్తులకు తామేమీ తీసిపోమని చాటుతున్నారు.


బ్రెయిలీ చుక్కలు

శతాధిక వృద్ధురాలి మృతి


వెంకమ్మ (ఫైల్)

హుజూరాబాద్ రూరల్: మండలంలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన ఆకునూరి వెంకమ్మ (108) బుధవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... వెంకమ్మ చలి తీవ్రతకు మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఐదుగురు కుమారులు, కూతురు ఉన్నారు.

ఒకరిపై కేసు

శంకరపట్నం: మండలంలోని లింగాపూర్ క్రాస్ రోడ్డు వద్ద బుధవారం వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు ఎస్‌ఐ ఎల్లయ్యగౌడ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా బ్రీత్ ఎనలైజర్ పరికరంతో నిర్వహించిన పరీక్షల్లో లింగాపూర్ గ్రామానికి చెందిన సందెళ్ల సంపత్ తాగి వాహనం నడిపినట్లు తేలిందన్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెల్లడించారు. అలాగే వాహన తనిఖీల్లో ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించినట్లు చెప్పారు.

మందు బాబులకు జైలు

కరీంనగర్ క్రైం: తాగి వాహనాలు నడిపిన కేసుల్లో మందు బాబులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ బుధవారం జిల్లాలోని వివిధ న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారు. 21 మందికి జైలు శిక్ష, జరిమానా, మరో 66 మందికి జరిమానా విధించారు. 87 మందికి జరిమానా రూపంలో రూ. 1,21,900 విధించారు.

పోలీసుల అదుపులో జమ్మికుంట వ్యాపారి?

- బ్యాంకును మోసం చేసేందుకు యత్నించిన కేసులో అరెస్ట్

జమ్మికుంట: జమ్మికుంటకు చెందిన ఓ ప్రముఖ వ్యాపారి హైదరాబాద్ పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. ఓ కార్పొరేట్ బ్యాంకును మోసం చేసేందుకు యత్నించిన కేసులో పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. కాగా, అతడిని నాచారం పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నట్లు తెలుస్తున్నది. పట్టణానికి చెందిన సదరు వ్యాపారిది బాగా బతికిన కుటుంబం. కొన్నేళ్లుగా వ్యాపారం చేస్తున్న అతడు నష్టపోయాడు. హైదరాబాద్‌లో ఉంటున్న తన దగ్గరి బంధువులు చేసే వ్యాపారంలోనూ పెట్టుబడులు పెట్టాడు. దాంట్లోనూ కలిసిరాలేదు. భాగస్వాములు కూడా నష్టపోయినట్లు సమాచారం. దీంతో అడ్డదారులు వెతికాడు. స్థానికంగా వ్యాపారం చేసి నష్టపోయిన మరో వ్యాపారితో జతకట్టాడు. అతడి బంధువులైన మరో ముగ్గురు వీరితో కలిశారు. బ్యాంకులకు టోకరా వేయాలని ప్లాన్ వేశారు. బెంగుళూరుకు చెందిన ఓ ఫార్మా కంపెనీ చెక్కును తయారు చేశారు. చెక్కులపై రూ.8కోట్లు రాసి, వారంక్రితం హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ బ్యాంకులో వేశారు. తమ అకౌంటుకు బదిలీ చేయాలని కోరారు. రూ.8 కోట్ల చెక్కును పరిశీలించిన బ్యాంకు అధికారులు.. సదరు కంపెనీ ప్రతినిధులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. చెక్కు నకిలీదని కంపెనీ ఫిర్యాదు చేయడంతో స్థానిక పోలీసులు వెంటనే బ్యాంకుకు వచ్చి, సదరు వ్యాపారి బంధువులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు. కాగా, మోసానికి సూత్రధారిగా భావిస్తున్న వ్యాపారి బుధవారం అనూహ్యంగా నాచారం పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. కాగా, విచారణలో కొందరు స్థానికుల పేర్లు కూడా బయటకు వస్తున్నాయనే వార్త నగరంలో చర్చనీయాంశమైంది.

నిందుతుల అరెస్ట్

చొప్పదండి, నమస్తేతెలంగాణ: మండలంలోని గుమ్లాపూర్‌లో ఓ వివాహితపై లైంగిక దాడికి యత్నించిన అదే గ్రామానికి చెందిన కోలపురి అజయ్, కోలపురి సాగర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రమేశ్ తెలిపారు. సీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివాహితపై గత అక్టోబర్ 30న కోలపురి అజయ్, కోలపురి సాగర్ లైంగిక దాడికి యత్నించినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 31న బాధితురాలు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ చంద్రశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ రాజమౌళి, శంకరయ్య, రాజయ్య, మధుసూదన్, కానిస్టేబుల్ రమేశ్, సంతోష్ ఉన్నారు.


నిందితుల అరెస్ట్ చూపుతున్న సీఐ, ఎస్‌ఐ

దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ దాడులు

- దుకాణాదారులపై కేసు, జరిమానా

కరీంనగర్ క్రైం: కరీంనగర్ బస్టాండ్‌లోని దుకాణాల్లో అధిక ధరకు అమ్మకాలు జరుపుతున్నారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. అధిక ధరకు తినుబండారాలు, నీళ్ల సీసాలు, ఇతర సామగ్రి విక్రయిస్తున్న దుకాణాదారులపై కేసు నమోదు చేసి రూ. 10 వేల వరకు జరిమానా విధించారు. అలాగే నగరంలోని క్రిస్టియన్ కాలనీలో గల 'ఏంజెల్' స్పోర్ట్స్ వేర్‌లో అనుమతి లేకుండా వివిధ రకాల స్పోర్ట్స్ షూ, డ్రెస్‌లు అమ్ముతున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, తూనికలు, కొలతలు, వాణిజ్య పనుల శాఖ అధికారులు కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. వివిధ బ్రాండ్లు గల సామగ్రి ఉండగా లీగల్ మెట్రాలజీ అధికారికి అప్పగించారు. కేసు నమోదు చేసి రూ. 25 వేల జరిమానా విధించారు. అలాగే బస్టాండ్ సమీపంలోని 'కల్పన' హోటల్‌లో బిర్యానీ, ఆహార పదార్థాలు సక్రమంగా లేవనే ఫిర్యాదు మేరకు దాడులు చేశారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హోటల్ యజమానిని హెచ్చరించారు. సీఐలు శ్రీనివాసరావు, కిరణ్, నాగరాజు, లీగల్ మెట్రాలజీ అధికారి రత్నప్రభ, సిబ్బంది పాల్గొన్నారు.


ఏంజెల్ స్పోర్ట్స్ వేర్‌లో తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్, తూనికలు, కొలతల శాఖ అధికారులు



బస్టాండ్‌లోని దుకాణంలో తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

గుట్కాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

- రూ. 5 వేల విలువైన గుట్కాలు, ద్విచక్ర వాహనం స్వాధీనం

మానకొండూర్: గుట్కాలను కిరాణ దుకాణాలకు అక్రమంగా సరఫరా చేస్తున్న వ్యక్తిని బుధవారం మానకొండూర్ పోలీసులు పట్టుకున్నారు. సీఐ కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలం కేంద్రంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామానికి చెందిన బండ సంతోష్ ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. వాహనం ఆపి తనిఖీ చేయగా రూ. 5,600 విలువైన నిషేధిత గుట్కాలు దొరికాయి. పోలీసులు గుట్కాలను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, సంతోష్‌ను స్టేషన్‌కు తరలించి విచారించారు. తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన గుట్కా వ్యాపారి నుంచి గుట్కాలను తీసుకువచ్చి పలు దుకాణాల్లో విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. వాహనాన్ని సీజ్ చేసి గుట్కాలను స్వాధీనం చేసుకొని సంతోష్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.


నిందితుడి అరెస్ట్ చూపుతున్న సీఐ బిల్లా కోటేశ్వర్




ప్రవచనాలు చేస్తున్న రమణాచార్య, పాల్గొన్న భక్తులు

తిరుప్పావై ప్రవచనాలు

కరీంనగర్ కల్చరల్ : గణేశ్‌నగర్‌లోని శ్రీనిలయంలో ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర పండితులు నమిలికొండ రమణాచార్య తిరుప్పావై ప్రవచనాలు చేశారు. వివిధ కాలనీల నుంచి వస్తున్న భక్తులకు తిరుప్పావై నేర్పిస్తూ, తిరుప్పావై అర్థం, పరమార్థాన్ని తెలుపుతున్నామని రమణచార్య పేర్కొన్నారు. భగవంతున్ని ఆరాధించేటప్పుడు అమ్మతో కూడిన స్వామిని ఆరాధించాలనీ, అదే మోక్షదాయకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్, లక్ష్మీనగర్, పాతబజార్, బోయవాడ, రాంనగర్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సుకు హాజరైన మహిళలు



మాట్లాడుతున్న మేయర్ రవీందర్‌సింగ్

మహిళల సహకారం అవసరం

- అప్పుడే స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో మంచి మార్కులు
- మేయర్ సర్దార్ రవీందర్ సింగ్
- 42వ డివిజన్‌లో మహిళా సంఘ సభ్యులకు అవగాహన సదస్సు
- హాజరైన మున్సిపల్ కమిషనర్ శశాంక

కార్పొరేషన్, నమస్తే తెలంగాణ : స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో మంచి మార్కులు సాధించాలంటే మహిళ సహకారం ఎంతో అవసరమని నగర మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ స్పష్టం చేశారు. బుధవారం 42వ డివిజన్ మార్క్‌ఫెడ్ వద్ద మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ రవీందర్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ శశాంక హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళల సాకారంతోనే సర్వేక్షన్‌లో కరీంనగర్‌కు మంచి మార్కులు వస్తాయని చెప్పారు. ఇళ్లతోపాటు పరిసరాలనూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటింటికీ ఇచ్చిన చెత్త బుట్టలను వాడి, చెత్తను వేరు చేసి రిక్షా కార్మికులకు సహకరించాలని కోరారు. కమిషనర్ శశాంక మాట్లాడుతూ చెత్తను వేరు చేయడమనేది ఒక్క రోజులో అయ్యే పని కాదనీ, దానిని అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, అడిషనల్ కమిషనర్ గౌతం రెడ్డి, మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

ముకరంపుర : వీరశైవ లింగాయత్, లింగబలిజ సంఘం యువజన విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూరం కరుణాకర్, బాకం సంతోష్, బీజేపీ నాయకురాలు గాజుల స్వప్న బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొట్టె అనిల్, ఎం శివకుమార్, ఏ గౌతంరాజ్, రాజేంద్రప్రసాద్, కరుణాకర్, సంతోష్, రాజేందర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

'కాలానుగుణంగా మార్చుకోవాలి'

హౌసింగ్‌బోర్డుకాలనీ : ప్రతి మనిషీ కాలానికి అనుగుణంగా జీవన విధానాన్ని మార్చుకోవాలని మాక్స్‌క్యూర్ దవాఖాన ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ అమరేశ్‌రెడ్డి సూచించారు. అప్పుడే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని చెప్పారు. స్థానిక జాన్‌విల్సన్ మెమోరియల్ హాల్‌లో సీపీ కమలాసన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పునరాకృతి సదస్సుకు ఆయన హాజరయ్యారు. 'జీవన విధానం-ఆహారపు అలవాట్లు' అనే అంశంపై మాట్లాడారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్ల వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పక్షవాతం, క్యాన్సర్ వంటివి మనిషిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని చెబుతూ, వ్యాధుల నివారణ, పాటించాల్సిన పద్ధతులను వివరించారు. పొగతాగడం, మద్యం తాగడం, ఎక్కువగా టీవీలు చూడడం వంటి అలవాట్లతో యుక్తవయస్సులోనే అనేక వ్యాధులు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒత్తిడి లేకుండా ఉండడం, మంచి ఆహారపు అలవాట్లు, నిరంతర యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం గడపవచ్చని తెలిపారు. మంచి అలవాట్లతోనే మంచి జీవితం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు వెంకటరమణ, ఉషారాణి, సీఐలు శ్రీనివాసరావు, మహేశ్‌గౌడ్, విజయ్‌కుమార్, మ్యాక్స్‌క్యూర్ అడ్మినిస్ట్రేటర్ గుర్రం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

'దాడికి నిరసనగా దీక్ష'

ముకరంపుర : ఈ నెల 1న మహారాష్ట్రలోని భీమ్ కొరేగావ్‌లో దళితులపై ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, అనుబంధ సంఘాల దాడికి నిరసనగా దీక్ష చేపట్టినట్లు తెలంగాణ మాల మహానాడు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లాల కనకరాజు తెలిపారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మాల మహానాడు నాయకులు బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లాల కనకరాజు మట్లాడుతూ దళితులపై దాడి చేయడం హేయమైన చర్య అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట శ్రీనివాస్, గోపాల భూషన్‌రావు, బొగ్గుల మల్లేశం, గంటల రేణుక, శ్రీలం పుష్పలత, మంజుల, విజయ, సుమిత్ర, జక్కుల లలిత, భూమన్న, జక్కనపల్లి గణేశ్, మేడి మహేశ్, రమేశ్, దండి రవీందర్, మద్దునాల రవీందర్, మాణిక్యరావు, ఉమామహేశ్వరి, కుతాడి శివరాజ్, యాదగిరి, ప్రేమ్‌కుమార్, తలారి సుధాకర్, పులి సుధీర్ పాల్గొన్నారు.



నిరసన దీక్ష చేస్తున్న దళిత సంఘాల నాయకులు

బంకుల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

- మున్సిపల్ కమిషనర్ శశాంక
- పెట్రోల్ బంకుల తనిఖీ

కార్పొరేషన్, నమస్తే తెలంగాణ : నగరంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ శశాంక ఆదేశించారు. స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని పెట్రోల్ బంకులను ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకుల్లో టాయిలెట్స్ నిర్మాణాలను పరిశీలించి, బంకు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బంకుల్లో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారం రోజుల్లో స్త్రీ, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్లను నిర్మించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో అడిషనల్ కమిషనర్ గౌతంరెడ్డి, ఏసీపీ వందనం, సానిటేషన్ అధికారి వెంకటేశం పాల్గొన్నారు.


సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏనుగు రవీందర్‌రెడ్డి, తదితరులు


సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్జేడీ ఎల్ సుహాసిని



నివాళులర్పిస్తున్న ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ నాయకురాళ్లు

సావిత్రీబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి

- జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ పిలుపు
- ఘనంగా మొదటి మహిళా ఉపాధ్యాయురాలి జయంతి వేడుకలు
- హాజరైన ఎమ్మెల్సీ నారదాసు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి

కలెక్టరేట్ : మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన సావిత్రీబాయి పూలేను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా పరిషత్ అధ్యక్షురాలు తుల ఉమ పిలుపునిచ్చారు. భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే జయంతిని జడ్పీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయిపూలే చిత్రపటానికి జడ్పీ అధ్యక్షురాలితోపాటు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో భాగస్వాములు కావడానికి సావిత్రీబాయి కృషి చేశారని కొనియాడారు. దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయరాలుగా నియమితులై మహిళల్లో అక్షరాస్యతను పెంచారని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు మాట్లాడుతూ సావిత్రీబాయి కృషి వల్లే మహిళల్లో ఆత్మగౌరవం పెరిగిందనీ, ఆమె ఆశయాలను సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, జడ్పీ సీఈవో పద్మజారాణి, పర్యవేక్షకులు జగన్నాథం శ్రీనివాస్, నల్ల రాజేందర్‌రెడ్డి, కిషన్, జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

పూలే జీవితం అందరికీ ఆదర్శం

టవర్‌సర్కిల్ : మహిళల చదువు కోసం 1848లోనే కృషి చేసి, మూఢాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రీబాయి పూలే జీవితం అందిరికీ ఆదర్శం కావాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) సుహాసిని పిలుపునిచ్చారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫిలింభవన్‌లో పీడీఎస్‌యూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆర్జేడీ సుహాసిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సావిత్రీబాయి తాను చదువుకోవడమే కాకుండా మహిళలందరికీ చదువు చెప్పించారనీ, సమాజ మార్పు కోసం తుది శ్వాస వరకూ పోరాడారని కొనియాడారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్, నాయకులు వినోద్, భరత్, రంజిత్, అధ్యాపకులు శ్రీధర్, మాలతి, మహేశ్, అనిల్, రాజు, మానస, జ్యోతి పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో : ఏనుగు రవీందర్‌రెడ్డి

మహిళా చదువు ప్రాముఖ్యమని చాటి, ఎంతోమంది మహిళలను విద్యావంతులను చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. నాయకులు తిరుపతినాయక్, ఎండీ ఫహాద్, నోముల మహేందర్, రవితేజ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ముకరంపుర : స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) జిల్లా సమితి, తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కూన శోభారాణి, జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లవ్వ, నగర ప్రధాన కార్యదర్శి కొట్టె అంజలి, నాయకురాళ్లు భాగ్యలక్ష్మి, అరుణ, బీసీ హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు కాల్వ నర్సయ్య యాదవ్, జిల్లా కోశాధికారి పైడిపల్లి రాజు, జాయింట్ సెక్రటరీ కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, ఉపాధ్యక్షుడు దీకొండ లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, బూడిద సదాశివ, ఎల్లయ్య, రాంమూర్తి పాల్గొన్నారు.

- తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు బలరాంనాయక్, ప్రధానోపాధ్యాయుడు భద్రయ్య ఆధ్వర్యంలో సుభాష్‌నగర్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి శివకుమార్, శ్రీనివాసరావు, భారతి, నర్సింహాచారి, శైలజ, లక్ష్మణమూర్తి, జయపాల్‌రెడ్డి, సత్యనారాయణరావు, ప్రమీల, నాగలక్ష్మి, సావిత్రి పాల్గొన్నారు.

కలెక్టరేట్ : ప్రభుత్వ గురుకుల సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాలలో స్వేరోస్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి చిత్రపటానికి ప్రిన్సిపాల్ లక్ష్మన్‌రావు పూలమాలలు వేసి, ఆమె సేవలను కొనియాడారు. అనంతరం శాతవాహన యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే శ్రీనివాస్, కల్లెపల్లి మల్లిక, ప్రొఫెసర్ కోడూరి శ్రీవాణి, ఎస్‌జీటీ ఉపాధ్యాయరాలు సునీత, బీ శారద, కే ప్రసన్నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌వో భాగ్యలక్ష్మి, సురేశ్, స్వప్న, శ్వేత, సృజన తదితరులు పాల్గొన్నారు.


- మంచిర్యాల చౌరస్తాలో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాయితోజు బ్రహ్మచారి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. నాయకులు మంచాల రవీందర్, శ్రీకాంత్, పెంట శ్రీనివాస్, కటుకోజ్వల వెంకటస్వామి, నర్సింహాచారి, సదానందం, నర్సయ్యచారి, ప్రవీన్, రాజు, శ్యాం. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.
- బీఎస్పీ జిల్లా కార్యాలయంలో సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బొడ్డు నాగరాజు, అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు పోశన్న, గాజుల రాజ్‌కోటి, గణేశ్, రమేశ్, అజయ్, వెంకట్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.
- టీఎస్‌ఆర్‌టీసీ కరంనగర్ రీజియన్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అసోసియేషన్ కార్యదర్శి దొంత రాజయ్య, చైర్మన్ కే లక్ష్మయ్య, నాయకులు పాల్గొన్నారు.
- బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జే గణేశ్, బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగురం రమేశ్, అరుణోదయ సమాఖ్య ఉపాధ్యక్షుడు దూడం లచ్చన్న, పటాకుల భూమయ్య, తలారి సుధాకర్, బొగ్గుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.
- సావిత్రీబాయి జయంతి సందర్భంగా పద్మనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయురాళ్లను ఘనంగా సన్మానించారు. సావిత్రీబాయి చిత్రపటానికి తెలంగాణ బీసీ యువన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిసెట్టి రాజేశ్‌గౌడ్ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సావిత్రీబాయి స్ఫూర్తితో మహిళలకు సాధికారత లభించినట్లు వక్తలు కొనియాడారు. మహిళా ఉపాధ్యాయురాళ్లు ఆర్ శోభారాణి, ఆర్ సుధారాణి, ఎస్ రవీందర్‌కౌర్‌ను సన్మానించారు. సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనుకయ్య, గాజె రమేశ్, గూడూరి సురేశ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.


సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


పద్మనగర్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

- డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సావిత్రీ బాయిపూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమాసాహెబ్ పూలమాలలు వేశారు. జిల్లా అధ్యక్షుడు బోడ మోహన్, మనోజ్, నరేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.
- జ్యోతినగర్‌లో 46వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ సావిత్రీబాయి చిత్రపటానికి ఘనంగా నివాళుర్పించారు. మహిళల కోసం సావిత్రీబాయి చేపట్టిన సంస్కరణలు చాలా గొప్పవని ఆమె కొనియాడారు.
- స్థానిక తెలంగాణ బీసీ ఫౌండేషన్ కార్యాలయంలో సావిత్రీబాయిపూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. సావిత్రీబాయి చేపట్టిన కార్యక్రమాలు మహిళలకు ఎంతో దోహదపడుతున్నాయని ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నాగరాజుప్రసాద్ చెప్పారు. నాయకులు ర్యాకం శంకర్, మల్లయ్య వెంకటేశ్వర్లు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి


ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్‌టీఎస్ నాయకులు

- ఎమ్మార్పీఎస్‌టీఎస్ జిల్లా అధ్యక్షుడు క్యాదాసి భాస్కర్

కలెక్టరేట్ : ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్‌టీఎస్ జిల్లా అధ్యక్షుడు క్యాదాసి భాస్కర్ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి గాజుల సాంబయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు ప్రకటించిన బీజేపీ, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని విస్మరించారని దుయ్యబట్టారు. చెప్పులు కుట్టే వృత్తిదారులకు రూ.2వేలు పింఛన్ ఇవ్వాలని కోరారు. నాయకులు సారంగం, బాబు, చంద్రయ్య, వసం త్, వెంకన్న, మంద భాస్కర్, వెంకటేశ్, కుమార్, రాజేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

‘మతోన్మాదుల ఆగడాలు అరికట్టాలి’

ముకరంపుర : దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద శక్తుల ఆగడాలను అరికట్టాలని తెలంగాణ దళిత ముస్లిం యునైటెడ్ ఫెడరేషన్ అధ్యక్షుడు మెండి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద మతోన్మాదశక్తుల దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు వసీం అహ్మద్, జక్కనపల్లి గణేశ్, బాబుభాయ్, నూతన ప్రసాద్, జమీల్, మగ్దూం అలీ సరాజ్, మాల మహార్ సామాజిక ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మంచాల వెంకటస్వామి, కార్యవర్గ సభ్యులు షేక్ సలీం, శివ, బిట్లు, పృథ్వీ, అన్వేష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ టోర్నీ


కరీంనగర్ స్పోర్ట్స్ : జిల్లా కేంద్రంలోని సర్కస్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న జీకే యూత్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. బుధవారం జరిగిన పలు మ్యాచుల్లో బిలాద్ జట్టుపై సతీశ్ జట్టు, సుఫ్వా జట్టుపై సురేశ్ జీపీ కింగ్స్, ఏఎంసీ రాజు జట్టుపై ఇస్లాంపురా జట్టు, కేసీసీ ఆసీఫ్ జట్టుపై షషాద్ జట్టు, గోపాల్‌పూర్ జట్టుపై అంజద్ జట్టు, కిసాన్‌నగర్ జట్టుపై నవాజ్ జట్టు విజయం సాధించింది. ప్రతిభ చాటిన క్రీడాకారులకు హెల్మెట్లు అందించారు.

మొదటి దశ 92.30శాతం!

- ■ జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి
- ■ మిగిలింది 7.70 శాతం మాత్రమే
- ■ సిద్ధమవుతున్న మ్యాన్యువల్ పహాణీలు
- ■ ప్రభుత్వ ఆదేశాలు రాగానే ఆన్‌లైన్‌లో నమోదు
- ■ 26 నుంచి ఈపాస్ పుస్తకాలు పంపిణీ చేసే అవకాశం

(కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

జిల్లాలో గతేడాది సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ నెలాఖరు వరకు భూరికార్డుల ప్రక్షాళన జరిగింది. 210 రెవెన్యూ గ్రామాలు ఉండగా నాలుగు ముంపునకు గురయ్యాయి. మిగిలిన 206 గ్రామాల్లో 46 రెవెన్యూ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతువారీగా భూరికార్డుల పరిశీలన చేశాయి. ఈ సందర్భంలో అనేక భూసమస్యలు రెవెన్యూ బృందాల దృష్టికి వచ్చాయి. రైతుల విజ్ఞప్తి మేరకు రెవెన్యూ అధికారులు వీటిని ఎప్పటికపుడు పరిష్కరించుకుంటూ వచ్చారు. గత నెల 31 వరకు రికార్డులను ప్రక్షాళన చేశారు. ముఖ్యంగా వ్యవసాయ భూములపై దృష్టి సారించిన అధికారులు అన్ని రకాల భూముల స్థితిగతులను రికార్డు చేశారు. వక్ఫ్ భూములు, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, అటవీ, దేవాదాయ భూముల వివరాలను కూడా సేకరించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములుగా విడదీసి మొదటి దశలో పార్ట్ ఏ కింద నమోదు చేశారు. ప్రస్తుతం వ్యవసాయ, వ్యవసాయేతర భూరికార్డుల ప్రక్షాళనలో 92.30 శాతం పూర్తి చేశారు. ఇంకా మిగిలింది 7.70 శాతమే కాగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు పార్ట్ బీ లో చేర్చారు. అయితే, జనవరి 1 నుంచి పార్ట్ బీ ప్రక్షాళన చేపట్టాలని ముందే నిర్ణయించినా పార్ట్ ఏ లోనే భూ సమస్యలు దాదాపుగా పూర్తి చేశారు. శుద్ధి చేసిన రికార్డులను మ్యాన్యువల్ పహాణీల్లో నమోదు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు రాగానే ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఇటు పార్ట్ బీ లో చేర్చిన సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వ ఆదేశాలు రావాల్సి ఉంది..



గంగాధర మండలం బూరుగుపల్లిలో పహాణీల జాబితాను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రభుత్వానికి నివేదికలు..

జిల్లాలో పూర్తయిన భూరికార్డుల ప్రక్షాళనపై గడువులోగానే ప్రభుత్వానికి నివేదికలు అందించారు. గత నెల 30 వరకు పరిష్కరించిన భూసమస్యలను పార్ట్ ఏ ద్వారా, పరిష్కరించని సమస్యలను పార్ట్ బీ ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వానికి అందిన నివేదికల ప్రకారం జిల్లాలోని 206 రెవెన్యూ గ్రామాల్లో 2,86,624 సర్వే నంబర్లలో 5,10,460.29 ఎకరాల భూములున్నాయి. ఇందులో 2,62,826 సర్వే నంబర్లలోని 4,71,193 ఎకరాల్లో భూరికార్డుల సమస్యలు పరిష్కరించారు. ఇందులో వ్యవసాయ భూములు 3,76,850 ఎకరాలు ఉంటే వ్యవసాయేతర భూములు 38,527 ఎకరాలున్నాయి. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వివిధ సంస్థల పరిధిలో మరో 55,814.38 ఎకరాలు ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఖాతాలవారీగా చూస్తే జిల్లాలో మొత్తం 2,41,339 ఖాతాలు ఉంటే 2,09,810 ఖాతాల్లో భూసమస్యలు పరిష్కారమయ్యాయి. ఇంకా 31,529 ఖాతాల భూ రికార్డుల్లో సమస్యలు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అయితే, అసైన్డ్ భూముల వివరాలను కూడా ప్రభుత్వం కోరడంతో వాటి సమగ్ర వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. రెండు మూడు రోజుల్లో పంపించే అవకాశం ఉందని చెబుతున్నారు..

కొత్తపాసు పుస్తకాలు..

వచ్చే వానాకాలం సీజన్ నుంచి రైతులకు ఏటా ఎకరానికి రూ. 8 వేలు అందించే లక్ష్యంతో ప్రక్షాళన చేసిన భూరికార్డుల వివరాలను రైతులకు పాస్ పుస్తకాల ద్వారా అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. 26వ జనవరి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్త పాస్ పుస్తకాల పంపిణీ ప్రారంభిస్తామని కార్యక్రమం ప్రారంభంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 26 నుంచి ఈ పాస్ పుస్తకాలు పంపిణీ చేసే అవకాశాలు ఉండవచ్చని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే శుద్ధి చేసిన రికార్డులను ముందుగా ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులతో మ్యాన్యువల్ పహాణీలు రాయిస్తున్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో మ్యాన్యువల్ పహాణీలు యుద్ధ ప్రాతిపదికన రాస్తున్నారు. గత నెల 31 వరకు గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన పహాణీల్లో అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తూనే రెవెన్యూ అధికారులు మ్యాన్యువల్ పహాణీల తయారీని పూర్తి చేస్తున్నారు.

మండలాల వారీగా వివరాలు..

మండలం	సర్వే నంబర్లు..	పరిష్కరించినవి..	శాతం	మొత్తం భూములు..	పరిష్కరించినవి	శాతం
కరీంనగర్ రూరల్	15,689	15,291	97.46	25,561.31	24,476.25	95.74
కొత్తపల్లి (హ)	16,042	14,614	91.09	24,471.21	22,932.22	93.71
చొప్పదండి	27,411	25,139	91.71	34,713.00	31,876.21	91.83
గంగాధర	13,635	13.154	96.47	39,394.35	38,168.26	96.89
రామడుగు	29,996	28,362	94.55	32,954.00	31,576.25	95.82
మానకొండూర్	36,004	34,477	95.75	49,524.13	46,627.34	94.15
తిమ్మాపూర్	27,717	26,007	93.83	38,952.07	36,494.08	93.69
గన్నేరువరం	6,661	6,062	91.07	26,473.28	24,021.31	90.74
కరీంనగర్ అర్బన్	1,520	0,004	00.26	5,891.00	446.35	07.58
డివిజన్ మొత్తం	**1,98,849**	**1,85,372**	**93.22**	**3,14,063.22**	**2,89,998.02**	**92.34**
హుజూరాబాద్	9,647	8,540	88.52	33,157.03	30,105.14	90.80
జమ్మికుంట	7,748	7,017	90.56	32,182.12	30,344.04	94.29
సైదాపూర్	8,746	8,022	91.72	35,150.35	32,844.23	93.44
వీణవంక	31,479	27,156	86.26	35,732.08	32,103.11	89.84
ఇల్లందకుంట	21,896	20,039	91.51	23,745.01	21,694.16	91.36
శంకరపట్నం	8,259	6,680	80.88	36,429.28	34,103.22	93.61
డివిజన్ మొత్తం	**87,775**	**77,454**	**88.24**	**1,96,397.07**	**1,81,195.09**	**92.26**

ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలి

- ■ నీటిని పొదుపుగా వాడుకోవాలి
- ■ ఎస్సారెస్పీ సీఈ శంకర్

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ), ఎల్ఎండీ రిజర్వాయర్‌లో ఆశించిన స్థాయిలో నీరు లేదనీ, రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని ఎస్సారెస్పీ సీఈ శంకర్ కోరారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ఎస్సారెస్పీ సీఈ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్సారెస్పీలో 42.14 టీఎంసీలు, ఎల్ఎండీలో 14.37 టీఎంసీల నీరు ఉన్నట్లు తెలిపారు. ఎల్ఎండీలో ఉన్న నీటిని మిషన్ భగీరథ కోసం 6 టీఎంసీలు, మిగతా నీటిని సాగు కోసం కేటాయించినట్లు తెలిపారు. ఎల్ఎండీ దిగువన డీబీఎం–24 వరకు నీటిని ఆయకట్టుకు అందించనున్నట్లు తెలిపారు. 8 రోజులు ఆన్, 7 రోజులు ఆఫ్ పద్ధతిన నీటిని విడుదల చేస్తామన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఎల్ఎండీ ఎగువన దాదాపు 2400 మోటార్లను కాకతీయ కాలువకు బిగించి నీటిని తోడేస్తున్నారనీ, దీంతో చివరి ఆయకట్టు రైతులకు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదన్నారు. చివరి ఆయకట్టు రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని మొదటి ఆయకట్టు రైతులు సహకరించాలన్నారు. కాకతీయ కాలువలపై రైతులు నీటి చౌర్యానికి పాల్పడకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని చెప్పారు. కాలువలను ధ్వంసం చేయవద్దనీ, సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు.



ఎస్సారెస్పీ సీఈతో మాట్లాడుతున్న పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

మాకు నీరు వచ్చేలా చూడండి

- ■ సీఈని కోరిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ : పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల ఆయకట్టుకు రావాల్సిన నీరు వచ్చేలా చూడాలని ఎస్సారెస్పీ సీఈ శంకర్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలోని సీఈ కార్యాలయంలో ఆయన సీఈని కలిసి నీటి విడుదలపై చర్చించారు. డీ–83, డీ–86 కాలువలకు ప్రస్తుతం 800 క్యూసెక్కుల కంటే ఎక్కువ రావడం లేదనీ, రెండువేల క్యూసెక్కులు విడుదల చేస్తేనే ఆయకట్టు రైతులకు నీరు అందుతుందని తెలిపారు. తమ నియోజకవరంలో చివరి ఆయకట్టు నీరందేలా చూడాలని కోరారు. కాకతీయ కాలువలకు రైతులు మోటార్లు బిగించి నీరు తరలిస్తున్నారనీ, దీంతో చివరి ఆయకట్టు రైతులకు నీరందడం లేదని సీఈ చెప్పారు. చివరి ఆయకట్టు రైతులకు నీరందేలా తాము చర్యలు తీసుకుంటామని సీఈ పేర్కొన్నారు.

మత్స్యకార్మికులకు మెరుగైన ఉపాధి

- ■ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ పోలు లక్ష్మణ్



ఇందుర్తిలో ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేస్తున్న చైర్మన్, జడ్పీటీసీ

చిగురుమామిడి: తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట పడిందనీ, మత్స్యకార్మికులకు ఉపాధి మెరుగుపడిందని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ పోలు లక్ష్మణ్ పేర్కొన్నారు. మండలంలోని ఇందుర్తి గ్రామంలో రూ.పది లక్షలతో ముదిరాజు కమ్యూనిటీ భవనానికి జడ్పీటీసీ వీరమల్ల శేఖర్‌తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం పోలు లక్ష్మణ్ మాట్లాడుతూ మత్స్యకార్మికులకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం పెంపొందించిందనీ, వందశాతం సబ్సిడీతో చేపపిల్లలను చెరువులకు, కుంటలకు పంపిణీ చేసిందని చెప్పారు. నిరుద్యోగ మత్స్యకార్మికులకు ఉపాధి కోసం సబ్సిడీపై మోటర్ సైకిళ్ళు, టాటాఏస్‌లు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. సంఘంలో సభ్యులుగా ఉన్న మత్స్యకార్మికులకు 75శాతం, ఇతరులకు 50శాతం సబ్సిడీతో వ్యక్తిగత చేపల పెంపకాన్ని ప్రభుత్వం పోత్సహిస్తున్నదన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా సీఎం రాష్ట్రంలో 600 ముదిరాజ్ కమ్యూనిటీ భవనాలు మంజూరు చేయగా ఉమ్మడి కరీంనగర్‌లో 120 మంజూరయ్యాయని చెప్పారు. ఇందుకు కృషి చేసిన మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అందె స్వప్న, ఎంపీటీసీలు అందె సుజాత, ఆకుల మొగిలి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, ఎస్సీ మైనారిటీ సెల్ అధ్యక్షులు కుట్ల చంద్రయ్య, ఎస్కే సిరాజ్, ఉప సర్పంచ్ నరేందర్, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ చింతపూల ఆంజనేయులు, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కంది రాజశేఖర్‌రెడ్డి, నాయకులు, డైరెక్టర్లు అందె పోచయ్య, అందె చిన్నస్వామి, మల్లేశం, తోట సతీశ్, నాగరాజు, మల్లేశ్, కనుకయ్య పాల్గొన్నారు. అనంతరం పోలు లక్ష్మణ్‌ను అధ్యక్షుడు, పాలకవర్గ సభ్యులు శాలువాతో సత్కరించారు.

రాష్ట్ర స్థాయి సాహితీ పురస్కారానికి ఎంట్రీల ఆహ్వానం

కరీంనగర్ కల్చరల్: కరీంనగర్ సాహితీగౌతమి ద్వారా ప్రతి ఏటా ఇచ్చే చింతల లక్ష్మారెడ్డి స్మారక రాష్ట్ర స్థాయి పురస్కారం–2017కు గాను మహిళా కథకుల నుంచి కథా సంకలనాలను ఆహ్వానిస్తున్నట్లు పురస్కార కమిటీ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ వసంత, సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దాస్యం సేనాధిపతి, గాజుల రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2015,16,17 సంవత్సరాల్లో వెలువరించిన కథా సంకలనాల నాలుగు ప్రతులను 25 జనవరిలోగా పంపాలన్నారు. పురస్కారం కింద ఐదు వేల రూపాయల నగదు, ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9440525544లో సంప్రదించాలన్నారు.

Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత
Bank Specialist Officers Exam Special

Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:
'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:
4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:
Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order.
A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of
the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old
(d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:
A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191
(c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by
(e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:
Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:
P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:
Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.
You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs

Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad





1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver
c. Gold d. None

14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

అభివృద్ధిలో ఆదర్శం

- ఎంపీపీ దూలం బాలాగౌడ్
- ఎమ్మెల్యే బొడిగ శోభ చిత్రపటానికి పాలాభిషేకం

గంగాధర రూరల్: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే బొడిగ శోభ ఆదర్శంగా నిలుస్తున్నారని ఎంపీపీ దూలం బాలాగౌడ్, గంగాధర మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేండ్ల పద్మ పేర్కొన్నారు. మండలంలోని కురిక్యాల నుంచి కొండన్నపల్లి, ఆదర్శ పాఠశాల మీదు గా రామడుగు మండలం పందికుంట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.77 కోట్లు మంజూరు చేసినందుకు కురిక్యాల గ్రామ పరిధిలోని బొమ్మలమ్మ గుట్ట వద్ద సర్పంచ్ నేరెళ్ల భూమాగౌడ్, కొండన్నపల్లి వీడీసీ చైర్మన్ ఉప్పుల గంగాధర్ ఎమ్మెల్యే బొడిగ శోభ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ రోడ్డు నిర్మాణం జరిగితే బొమ్మలమ్మగుట్టతో పాటు ఆదర్శ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు సౌకర్యంగా ఉం టుందన్నారు. బీటీ రోడ్డు నిర్మాణానికి నిధు లు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల బాపురెడ్డి, నాయకులు సత్తు క నకయ్య, రేండ్ల రాజిరెడ్డి, కర్ర విద్యాసాగర్ రెడ్డి, కుంట రాజ య్య, రేండ్ల కిరణ్, మామిడి అశోక్, కూస కనకయ్య, శంకరయ్య, అనిల్ పాల్గొన్నారు.


గంగాధరరూరల్: కురిక్యాలలో ఎమ్మెల్యే బొడిగ శోభ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


చొప్పదండి: రుక్మాపూర్‌లో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండలంలోని రుక్మాపూర్ గురుకుల పాఠశాలలో టీఆర్‌ఎస్ యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ మునిగాల చందు ఆధ్వర్యంలో విద్యార్థులు ఎమ్మె ల్యే బొడిగ శోభ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ, కొలిమికుంట రాష్ట్ర రహదారి నుంచి రుక్మాపూర్ గురుకుల పాఠశాల వరకు బీటీ రోడ్డు నిర్మించేందుకు రూ.కోటి 50 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బొడిగ శోభకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నెరుమట్ల మల్లేశం, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మంద నర్సయ్య, నాయకులు చొక్కాల స్వామి, దొంతిసారపు సంపత్, దూస రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి ఫూలేను ఆదర్శంగా తీసుకోవాలి

గంగాధర రూరల్: మహిళలు సావిత్రీబాయి ఫూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలని టీఆర్‌ఎస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. మండలంలోని బూరుగుపల్లి వివేకవర్ధిని పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి ఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవిశంకర్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వే సి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1848 సంవత్సరంలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి మహిళల అభివృద్ధికి పోరాడిన సంఘ సంస్కర్త సావిత్రీబాయి ఫూలే అని కొనియాడారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దీవెన, నాయకులు నర్సింగ్‌బా బు, అజయ్, మల్లేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సావిత్రీబాయి ఫూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న రవిశంకర్

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండల కేంద్రంలోని మర్లవాడ సమీపంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాబా నిర్వాహకులు రూ.70వేల విరాళం చెక్కు సీఐ రమేశ్, ఎస్ఐ చంద్రశేఖర్‌కు అందజేశారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రాజమౌళి పాల్గొన్నారు.

నామినేషన్ల పరిశీలన

గంగాధర: గంగాధర, ఆచంపల్లి ఎంపీటీసీ స్థానాలకు ఈ నెల 11న ఉపఎన్నికలు జరుగనుండగా బుధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అభ్యర్థులు వేసిన నామినేషన్లను పరిశీలించారు. గురువారం నుంచి ఉపసంహారణ ఉంటుందని ఆయన తెలిపారు.

ప్రతి ఎకరానికి నీరు అందించాలి

- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- మొగ్దుంపూర్ వద్ద డీ-89 కెనాల్ పరిశీలన

కరీంనగర్ రూరల్: ఎస్సారెస్పీ కాలువ నీరు ప్రతి ఎకరానికి అందించే దిశగా అధికారులు చొరవ చూపాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సూచించారు. బుధవారం మండలంలోని మొగ్దుంపూర్ వద్ద ఎస్సారెస్పీ డీ-89 కెనాల్‌ను ఆయన పరిశీలించారు. రెండు రోజులు నీరు విడుదల చేసి, నిలిపివేయడంపై అధికారుల వివరణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు అలసత్వం వీడి పూర్తి స్థాయిలో, పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేయాలన్నారు. రేవల్ల ఫీడర్ చానల్ వద్ద 3వేల క్యూసెక్కులకు, రెండు వేల క్యూసెక్కుల నీరు అందుతుందనీ, కెనాల్ పైన విద్యుత్ మోటర్లు వాడడంతో కాలువకు వచ్చే నీరు తక్కువగా విడుదల అవుతుందని తెలిపారు. మొగ్దుంపూర్ వద్ద తట్టుకాలువ మరమ్మతులు చేయాల్సి ఉందనీ, మొదటి విడతలో మరో రెండు రోజులు మాత్రమే నీటిని విడుదల చేస్తారని అధికారులు తెలుపుతున్నారని వివరించారు. రెండో విడతలో అన్ని ఫీడర్ చానళ్లకు విడతల వారీగా మూడు రోజుల పాటు, పూర్తి స్థాయిలో కాల్వలకు నీరు విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఇక ముందు నీటి విడుదలపై ఎస్ఈతో ఎమ్మెల్యేలు, మంత్రితో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రైతులను సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సీజన్‌లో తట్టు కాలువ గోడను మరమ్మతులు చేయాలనీ, సీజన్ తరువాత తట్టు కాలువ నిర్మాణం పూర్తిస్థాయిలో చేస్తారని వివరించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా నీటిని విడుదల చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఈఈ వేణుగోపాల్, ఏఈ శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తుల బాలయ్య, ఉపసర్పంచులు తొగారు మల్లారెడ్డి, పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, పబ్బతి రంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజిరెడ్డి, రమేశ్, తిరుపతి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కెనాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎస్సారెస్పీ ఈఈ

అణగారిన వర్గాల ఆశాదీపం సావిత్రీబాయి

- ప్రొఫెసర్ సూరపెల్లి సుజాత
- ఘనంగా జయంతి వేడుకలు



రామడుగు: నివాళులర్పిస్తున్న విద్యార్థులు

రామడుగు: అణగారిన వర్గాల ఆశాదీపం సావిత్రీబాయి పూలే అని ప్రొఫెసర్ సూరపెల్లి సుజాత, చొప్పదండి సీఐ రమేశ్ పేర్కొన్నారు. మండలంలోని గోపాల్‌రావుపేట ప్రగతి డిగ్రీ కళాశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరొందిన సావిత్రీబాయి పూలే అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేశ్, డీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కనకం వంశీ, ట్రస్మా అధ్యక్షుడు శేఖర్‌రావు, నాయకులు సత్యరాజ్‌వర్మ, బాపురాజు పాల్గొన్నారు. మండలంలోని సరస్వతి విద్యాలయంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉప్పుల శ్రీనివాస్, కోకరస్పాండెంట్ ఉప్పుల సత్యం,మార్య యువసేన అధ్యక్షుడు బండపెల్లి శ్రీకృష్ణ, నాయకులు కల్లెపెల్లి పర్శరాములు, రాజేందర్, అనిల్, లక్ష్మణ్, ప్రదీప్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండలంలోని దేశాయిపేటలో తెలంగాణ జాగృతి గ్రామ కన్వీనర్ పచ్చిమట్ల తిరుపతి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కన్వీనర్ మ్యాకల తిరుపతి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు విభాగం నియోజకవర్గ కన్వీనర్ చేగంటి జలపతి, మండల కోకన్వీనర్ పిట్టల సత్యం, నాయకులు మనోహర్, వెంకటేశ్, ప్రశాంత్, నర్సయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో స్వేరోస్ మండలాధ్యక్షుడు వడ్లూరి తిరుపతి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు, మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, టీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు మాచర్ల వినయ్, ఆర్ఐ మన్‌విత్, స్వేరోస్ మండల ఉపాధ్యక్షుడు అరవింద్ , పెద్దెల్లి లక్ష్మణ్, అంబేద్కర్ యువజన సంఘం పట్టణాధ్యక్షుడు పెద్దెల్లి శ్రీనివాస్, అనిల్‌కుమార్, హరీశ్, నరేశ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణాధ్యక్షుడు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ రమేశ్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, మాజీ ఎంపీటీసీ రత్నం, నాయకులు శ్రీనివాస్, తిరుపతి, అనిల్, నరేందర్ పాల్గొన్నారు.

గంగాధర: మండల కేంద్రంలోని చౌరస్తాలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో, ఐకేపీ కార్యాలయంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఎస్ఐ స్వరూప్‌రాజ్, ఏపీఎం జ్యోతి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు కోలేపాక స్వామి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాస్, డప్పు కళాకారుల డప్పుల మోత సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్, నాయకులు లంకదాసరి కనకయ్య, గుంటుకు రవీందర్, దొమకొండ మల్లయ్య, చిలుముల రాజయ్య, కల్లెపు లక్ష్మి, ద్యావ సంజీవ్,అంజయ్య, స్వేరోస్ నాయకులు శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

గంగాధర రూరల్: సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో బీఎస్పీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్లాల రాజేందర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ద్యావ శ్రీనివాస్, మండలాధ్యక్షుడు గుంటుకు మధు పాల్గొన్నారు. కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. బూరుగుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులు సుప్రియ, సుజాతను ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్‌కుమార్, శ్యాంసుందర్, రవి, రాజశేఖర్,పాల్గొన్నారు.

గన్నేరువరం రూరల్: గుండ్లపల్లి గ్రామంలోని సద్గురు జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ కొంపెల్లి రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు నిషాని రామచంద్రం, అధ్యాపకులు భూమేశ్, సంపత్, బాబు, రాజు, రజిత పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్: మండలంలోని మొగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ తాళ్ళపల్లి లక్ష్మి, శ్రీనివాస్ ఉపాధ్యాయురాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు కుక్కట్ల రమేశ్, శేఖర్, పవన్, రమేశ్, కృష్ణ, సంపత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


చొప్పదండి: మహిళాఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు


గంగాధరరూరల్: కురిక్యాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


కరీంనగర్‌రూరల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్

నేడు మండల సర్వసభ్య సమావేశం

చిగురుమామిడి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఖాజా మొహినొద్దీన్ తెలిపారు. ఎంపీపీ తాడూరి కిష్టయ్య అధ్యక్షతన జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, డివిజన్, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

రైతులను ఆదుకోవాలి

గంగాధర రూరల్: వరదకాలువకు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని టీడీపీ మండలాధ్యక్షుడు మల్యాపురం రాజేశం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కమలాపురం శ్రీపతిరావు, ఇప్పలపెల్లి మధు, దొంతుల వేణుగోపాల్, పొన్నం తిరుపతి, బొల్లబత్తిని పర్శరాములు, సత్యం, కొక్కుల రాజేశం, ఐట్ల విష్ణు, బొడ్డ అంజయ్య పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి ఉన్నత లక్ష్యం ఉండాలి

కరీంనగర్ రూరల్: ప్రతి విద్యార్థికి ఉన్నత లక్ష్యం ఉండాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు రాంటెంకి ఓమాజీ అన్నారు. బుధవారం దుర్శేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారధి, ఆలయ ఫౌండేషన్ సంయుక్తంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధురి , వారధి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రాజు, మహేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యుడిని నియమించాలి

రామడుగు: మండలంలోని గుండిగోపాల్‌రావుపేట పీహెచ్‌సీలో పూర్తిస్థాయి వైద్యుడిని నియమించి రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతూ టీడీపీ మండల నాయకులు బుధవారం కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి రవీందర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు అమిరిశెట్టి సుధాకర్, నాయకులు బండ అజయ్‌రెడ్డి, కిశోర్, గట్టయ్య, వెంకటేశ్‌గౌడ్, మధు, కమలాకర్ పాల్గొన్నారు.

మనసాదేవి ఆలయ ప్రహరీ నిర్మాణం

గన్నేరువరం: ఖాసింపేట గ్రామంలో స్వయం భూ మానసాదేవి, అష్టలక్ష్మి విగ్రహాలు బయల్పడటంతో కమిటీ చైర్మన్ బద్దం తిరుపతిరెడ్డి, ఏలేటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కమిటీ సభ్యులు ఆలయంతో పాటు ప్రహరీ నిర్మాణానికి తమవంతుగా పని చేస్తామని తెలిపారు. ఆలయం ముందు 108 లింగాలను చేపట్టబోతున్నామని తెలిపారు. ఉపసర్పంచ్ సందవేణి తిరుపతి, శింగిరెడ్డి లచ్చిరెడ్డి, బుర్ర ఎల్లయ్యగౌడ్, బొజ్జ మల్లేశం, బద్దం రాజిరెడ్డి, బద్దం మల్లారెడ్డి, కల్లెపల్లి దుర్గయ్య, దేశరాజు కనకాచారి, వెంకటయ్య, కర్ర్నె చంద్రయ్య, బద్దం తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

భూమిపూజ

మల్యాల: రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా గొల్ల కురుమల కు గొర్రెలను అందజేసిన లబ్దిదారులకు ఉపాధి హామీ పథకం కింద అదనంగా షెడ్లను సైతం మంజూరు చేస్తుందని ఎంపీడీవో ఎన్ఆర్ మల్హోత్రా అన్నారు. మండలంలోని ఒగులాపూర్ గ్రామంలో బుధవారం ఎంపీడీవో మల్హోత్రా గొర్రెల షెడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ షెడ్లను నిర్మించుకునేందుకు ఆసక్తి గ ల రైతులు దినాల్లో మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ జలపతిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామసభలకు అధికారులు హాజరుకావాలి


శంకరపట్నం: మెట్‌పల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ చందీరాణి

శంకరపట్నం: గ్రామసభలకు అధికారులు హాజరుకావాలనీ, రాని వారిపై చర్యలు తీసుకుంటామని ఈఓపీ ఆర్డీ చందీరాణి హెచ్చరించారు. బుధవారం మండలంలోని మెట్‌పల్లి, లింగాపూర్, కాచాపూర్, ధర్మారం, చింతలపల్లె, గద్దపాక గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. శాఖల వారీగా సమస్యలను సమీక్షించారు. పలు గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వీఓఏలు, అంగన్‌వాడీ టీచర్లు, వీసీఓలు, లైన్‌మెన్లు తదితర శాఖల బాధ్యులు గైర్హాజరయ్యారు. గైర్హాజరైన వారి వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఈఓపీఆర్డీ వెల్లడించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. పారిశుద్య పనుల నిర్వహణ, తాగునీరు, విద్యుత్ దీపాలతో పాటు పలు అంశాలపై చర్చించారు. పాలకవర్గ సభ్యులు పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు పొలవేని భిక్షపతి, జన్నపురెడ్డి హైమావతి, చింతిరెడ్డి సరోజన, పల్లె సంజీవరెడ్డి, గుర్రాల తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, శ్రీధర్, రమేశ్, సుస్మిత, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన ఉపాధ్యాయులు, నాయకులు



ఎస్ఐ వంశీకృష్ణ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కరస్పాండెంట్ అజయ్‌వర్మ

గన్నేరువరం: మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ బుట్ల శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సెక్రటరీ సొల్లు అజయ్‌వర్మ ఎస్ఐ వంశీకృష్ణకు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్ తినిపించారు. జిల్లా యూత్ వింగ్ ప్రధానకార్యదర్శి కొంకటి అనిల్, మాల మహానాడు మండలాధ్యక్షుడు తుమ్మ ప్రభాకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: ఖాసింపేట గ్రామ సర్పంచ్ బీజేపీ జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డి, నాయకులు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వంశీకృష్ణను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సభ్యులు ఎస్ఐని శాలువతో సన్మానం చేసి స్వీట్లు తినిపించారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు తేల్ల సంతోశ్, మహేందర్, బూర వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు మునిగంటి లింగయ్య, బద్దం సంపత్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, బద్దం కరుణాకర్‌రెడ్డి, మంద రాజు, విజయ్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐకి స్వీట్ తినిపిస్తున్న నాయకులు

నేడు పౌరహక్కుల దినోత్సవం

మానకొండూర్ రూరల్: మండలంలోని వెల్దిగ్రామంలో గురువారం ఉదయం 11 గంటలకు పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కేవీ మహేందర్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

పార్కుల్లో ఓపెన్ జిమ్‌లు


అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు









కరీంనగర్ నగర ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం నగరపాలక సంస్థ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నది. ఇందులో భాగంగా నగరంలోని అన్ని పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నది. మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు చేయనుండగా అంబేద్కర్ స్టేడియంలో త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. - కార్పొరేషన్, నమస్తే తెలంగాణ

- మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు
- పైలెట్ ప్రాజెక్టుగా అంబేద్కర్ స్టేడియం
- ఇప్పటికే వచ్చిన పరికరాలు
- త్వరలో ప్రారంభోత్సవానికి సన్నాహాలు

నగరంలో ఉదయం పూట వాకింగ్, జాగింగ్‌కు వచ్చే ప్రాంతాలను గుర్తించి ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని గత నెలలో నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ బల్దియా అధికారులకు సూచించారు. ఈ మేరకు వారు ఆయా ప్రాంతాల్లో మొదటి విడతలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. వీటి వల్ల నగర ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించినట్లవుతుందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ జిమ్‌లలో శారీరకంగా చేపట్టే ఎక్సర్‌సైజులకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ వస్తువులను ఎవరైనా వినియోగించుకునేందుకు వీలుంటుంది.

మొదట పది ప్రాంతాల్లో..

ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసేందుకు మొదటి విడతగా నగరంలోని 10 పార్కు స్థలాలు ఏంపిక చేశారు. ఇందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టు కింద నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ఇప్పటికే పరికరాలను ఏర్పాటు చేశారు. వీటిని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మేయర్ వెల్లడించారు. వీటి వినియోగంపై స్థానికుల అభిప్రాయం మేరకు మిగిలిన ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతగా ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల, కశ్మీర్‌గడ్డ, హౌసింగ్‌బోర్డుకాలనీ, అలకాపురికాలనీ, విద్యానగర్, జ్యోతినగర్ ప్రాంతాల్లో సుమారు రూ.5.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నారు.

సాధారణ ప్రజలకు అందుబాటులో..

ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు జిమ్‌లకు వెళ్లే స్థోమత లేని వారికి ఈ ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వీటి వల్ల యువతతో పాటు పెద్దలు కూడా సాధారణ ఎక్సర్‌సైజులు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. వాకింగ్, జాగింగ్ చేసే ప్రాంతాల్లో వీటి కోసం కొంత స్థలం కేటాయించుకొని ఏర్పాటు చేయనున్నారు. అయితే వీటి పర్యవేక్షణపై దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు. ముఖ్యంగా జిమ్ పరికరాలు కూడా అందరూ వినియోగించుకునే ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

మంచి అవకాశం



ప్రభుత్వ స్థలాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగపడతాయి. వేల రూపాయలు వెచ్చించి జిమ్‌లకు వెళ్లలేని వారికి ఒక మంచి అవకాశం. భారీ పరికరాలు ఏర్పాటు చేయకున్నా సాధారణంగా వినియోగించుకునే వాటిని ఏర్పాటు చేయడం వల్ల శారీరకంగా ఎంతో ఉపయోగంగా ఉంటుంది. - ప్రవీణ్

పర్యవేక్షణ ఉండాలి



పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయం. అయితే వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. సామగ్రి చెడిపోకుండా చూసుకోవడం, ఎవరూ ఎత్తుకెళ్లకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలి. ఓపెన్ జిమ్‌లు సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. - రామారావు

యువతకు ఎంతో ఉపయోగం



ఈ ఓపెన్ జిమ్‌లు పేద, సాధారణ యువతకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. శారీరకంగా బలంగా ఉండేందకు ఉపయోగపడతాయి. అన్ని పార్కుల్లో కూడా ఏర్పాటు చేయడంతో పాటు ఆయా కాలనీ వాసుల అభిప్రాయాలు తీసుకొని వారి అవసరాల మేరకు ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. - నారాయణరెడ్డి

శరవేగంగా.. 'టీఎస్‌టీపీపీ'

- దూకుడు పెంచిన ఎన్టీపీసీ
- షెడ్యూల్ ప్రకారం పనులు, ఇప్పటికే 30శాతం పూర్తి
- నిర్మాణంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం
- రక్షణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం
- తాజాగా 'బాయిలర్ ఎరక్షన్' ప్రారంభం
- 2019 అక్టోబర్‌నాటికి అందుబాటులోకి తేవడమే లక్ష్యం


ప్రాజెక్టు మ్యాపును పరిశీలిస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ కోసం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు' నిర్మాణ వేగం పుంజుకుంది. రూ.10,598.98కోట్ల భారీ వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ కేంద్రాన్ని ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ సందర్శించడం మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఇప్పటికే 30శాతం పనులు చకచకా పూర్తికాగా, తాజాగా బాయిలర్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టును వీలైనంత పూర్తిచేయడమే లక్ష్యంగా నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూనే, ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నది. - జ్యోతినగర్

జ్యోతినగర్: రామగుండం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం' పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇది పూర్తయితే ఇప్పటికే 2600 మెగావాట్ల విద్యుదుత్పత్తితో దక్షిణభారత వెలుగుల దివ్వెగా కాంతులీనుతున్న సంస్థ ఖ్యాతి మరింత పెరుగనున్నది. ఈ క్రమంలో 2019 అక్టోబర్ నాటికి ఉత్పత్తి దశలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీపీసీ ముందుకుసాగుతున్నది. నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ షెడ్యూల్ ప్రకారం పనులు చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం 2016 జనవరి 29 జీరో తేదీగా మొదలుకాగా, ఇప్పటివరకు 30శాతం మేర పూర్తయింది. ఆయా విభాగాల్లో సివిల్ పనులు చివరి దశకు చేరుకోగా, ప్రస్తుతం ప్రధాన పనులు మొదలయ్యాయి. ఇటీవల జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో భాగంగా ఈ ప్రాజెక్టును సందర్శించడంతో మరింత వేగవంతమయ్యాయి. ప్రధానమైన టర్బన్ జనరేటర్, స్టీమ్ జనరేటర్ నిర్మాణ పనులు అవార్డు పొందిన బీహెచ్‌ఈఎల్, అల్‌స్టోం కంపెనీలు ఫౌండేషన్‌లో ఇప్పటికే కాంక్రీట్ పనులు పూర్తిచేశాయి.

బాయిలర్ పనులకు శ్రీకారం..

నేలబారు పునాది, పిల్లర్లు తదితర పనులు పూర్తికావడంతో రెండు యూనిట్లకు సంబంధించిన బాయిలర్లు నెలకొల్పేందుకు ఎన్టీపీసీ అధికారులు ఇటీవల భూమి పూజ చేశారు. ఇప్పటికే టర్బన్ జనరేటర్‌కు స్ప్రింగ్‌లను అమర్చిన అధికారులు మరో పక్క ఐడీ ఫ్యాన్ నిర్మాణం, ఈఎస్‌పీ ఎరక్షన్, బాయిలర్ కాంక్రీట్ పనులు పూర్తి కావడంతో ప్రధాన బాయిలర్ నెలకొల్పే పనులకు శ్రీకారం చుట్టారు. మరో పక్క బ్యాలెన్స్ ఆఫ్ ప్లాంటు(బీఓపీ)తోపాటు మూడో దశ పనులు సీహెచ్‌పీ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు(డబ్ల్యూటీపీ), డీఎం ప్లాంటుతో పాటు తదితర పనులను టాటా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వేగంగా చేస్తున్నది. ఈ క్రమంలో కీలక స్టీమ్ జనరేటర్ బాయిలర్ నెలకొల్పేందుకు చేపట్టిన పనులను ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ దూబే ఇటీవల ప్రారంభించారు.

ప్రాజెక్టు మైలు రాయి

ఆంధ్రప్రదేశ్ చట్టం ప్రకారం తెలంగాణకు కేటాయించిన 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఫేస్-1 కింద 1600 మెగావాట్ల యూనిట్ల నిర్మాణానికి 2015, మే23న అభిప్రాయ సేకరణ జరిగింది. ఇక్కడ విద్యుదుత్పత్తికి కావాల్సిన బొగ్గు దిగుమతి కోసం ఒడిషాలోని మందాకిని'బి' కోల్ మైన్ నుంచి 2015 సెప్టెంబర్‌లో అనుమతి వచ్చింది. ఇక అదే ఏడాది అక్టోబర్‌లో ప్రాజెక్టుకు కావాల్సిన నీటిని స్థానిక ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తరలించేందుకు ఒప్పందం జరిగింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి 2016, జనవరి18న తెలంగాణ లిమిటెడ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థతో ఒప్పందం కుదిరింది. నిర్మాణానికి 2016 జనవరి 20న పర్యావరణ అనుమతులు రాగా, అదే ఏడాది అదే నెల 29 జీరో తేదీగా ఎన్టీపీసీ అధికారులు నిర్ణయించారు. ఇక చివరగా 2016 అక్టోబర్7న ప్రధాని మోదీ హైదరాబాద్ నుంచి రిమోట్ ద్వారా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

పనులను వేగవంతంగా చేస్తున్న ఎన్టీపీసీ యాజమాన్యం అదే సమయంలో భద్రతా నియమాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు ప్రాజెక్టులోని ఒక్కో పని ప్రాంతంలో ఒక సేఫ్టీ ఆఫీసర్ చొప్పున ఆయా ప్రాంతాల్లో రక్షణ చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే, కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల నుంచి నిత్యం పర్యవేక్షిస్తున్నారు. రక్షణ నియమాలు పాటించాలని సూచిస్తూ ప్రతి రోజూ తెలంగాణ సైట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లోని సురక్ష కేంద్రంలో ప్రాజెక్టు ఏజెన్సీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తూ, హెల్మెట్, బూట్లు, చేతి బ్లౌజ్‌లు, మాస్కులు అందజేసి విధులకు పంపుతున్నారు.


పూర్తయిన ఐడీ ఫ్యాన్ సివిల్ పనులు


స్టీమ్ జనరేటర్(బాయిలర్) పస్ట్ కాలమ్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ ఈడీ పూజలు

కూరగాయలు C/O తిమ్మాపూర్


ఫెన్సింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న బీర


డ్రిప్ ద్వారా సాగవుతున్న మిర్చి

- కొత్త పద్ధతులతో లాభాల బాట
- సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు
- ఆదర్శంగా నిలుస్తున్న రైతులు

తీరొక్క కూరగాయల పంటలకు కేరాఫ్‌గా నిలుస్తున్నది తిమ్మాపూర్ గ్రామం. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ.. సరి కొత్త పద్ధతులతో సాగు చేస్తూ.. సేంద్రియ ఎరువులు వాడుతూ.. అధిక దిగుబడులు సాధిస్తున్నారు ఈ గ్రామ రైతులు. - తిమ్మాపూర్ రూరల్


సాగవుతున్న దొండ

మారుతున్న కాలానికనుగుణంగా వ్యవసాయంలో సాగు విధానాన్ని మార్చుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు తిమ్మాపూర్ గ్రామ రైతులు. మెట్ట ప్రాంతం కావడంతో నీటి వృథా కాకుండా డ్రిప్‌తో పాటూ మల్చింగ్ విధానంలో సేంద్రియ ఎరువులు వాడుతూ కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. పెన్సింగ్ విధానంలో తీగ జాతులు వేస్తున్నారు. సాంప్రదాయ పంటలకు ఎకరాకు వాడే నీటిని డ్రిప్ ద్వారా నాలుగెకరాల్లో కూరగాయలు పండించవచ్చని చెబుతున్నారు.

ఒక్కో రైతు.. ఒక శాస్త్రవేత్త

గ్రామంలోని రైతులు కూరగాయల పంటలపై పూర్తి అనుభవం సాధించారు. పంటకు ఏదైనా వ్యాధి సోకినపుడు ఆ వైరస్ గురించి క్షుణ్ణంగా పరిశీలన చేస్తారు. ఏ మందులను పిచికారి చేస్తే నయమవుతాయో, పం టల దిగుబడి ఎలా పెరుగుతుందో? అనే అంశాలు వారికి వారే పరిశోధ న చేసుకుంటూ శాస్త్రవేత్తలుగా మారుతున్నారు. కూరగాయలు ఏ సమయంలో పండిస్తే మార్కెట్లో వాటికి డిమాండ్ ఉంటుందో? అవగాహన కలిగి ఉంటారు. పురుగుల మందులు కాకుండా వారు స్వయంగా తయా రు చేసుకున్న మందులను పిచికారి చేసుకుంటూ పంటలను సంరక్షించుకుంటున్నారు. మందులకు ఎక్కువ పెట్టుబడులు కాకుండా ఉండడంతో పాటూ భూమిని కాలుష్యం, రసాయనాల భారి నుంచి రక్షించుకుంటున్నారు.


మార్కెట్‌కు తరలించడానికి సిద్ధంగా ఉన్న కూరగాయలు

350 ఎకరాల్లో సాగు

తిమ్మాపూర్‌లో 350 ఎకరాల్లో రైతులు కూరగాయలు పండిస్తున్నారు. ఎక్కువగా టమాట, మిర్చి, క్యాబేజీ, వంకాయ, బబ్బెర, తీగజాతులైన బీర, దొండ, సోర, కాకర సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.20వేల వరకు పెట్టుబడి పెడుతూ, వ్యవసాయ, ఉద్యనవన శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తున్నారు. సాగులో మెలకువలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పండించిన కూరగాయలను కరీంనగర్ మార్కెట్‌కు తరలిస్తున్నారు.

పట్టభద్రులే..రైతులు

మండలంలో కూరగాయల సాగు చేసేవారు అధికంగా పట్టభద్రులైన యువకులే. ఉన్నత చదువులకు వెళ్తూనే ఖాళీ సమయాలల్లో తమ పొలాల్లో పనులను చేసుకుంటున్నారు. సాంప్రదాయంగా వస్తున్న కూరగాయల పంటలను చూస్తూ పెరిగి, ఇప్పుడు సరికొత్త సాంకేతిక పద్ధతులతో సాగు చేస్తున్నారు.

కూలీలకు చేతినిండా పని

చాలా గ్రామాల్లో కేవలం వరి నాట్లు, కలుపులున్నప్పుడే కూలీలకు పని ఉంటుంది. మిగిలిన రోజుల్లో ఇతర గ్రామాలకు వలస వెళ్లడం లేదా ప్రభుత్వం కల్పించే ఉపాధి పనికి వెళ్లడం కనిపిస్తుంది. కానీ తిమ్మాపూర్‌లో మాత్రం అందుకు భిన్నంగా కూలీలకు ఏడాదిపాటూ పని దొరుకుతుంది. అందరూ ఎక్కువగా కూరగాయ పంటలే సాగు చేస్తుండడంతో మొక్కలు నాటిన నాటి నుంచి కాత అయిపోయే దాక ఏదో ఒక విధంగా పని దొరుకుతుంది. ఇతర గ్రామాల నుంచి కూడా అప్పుడప్పుడు కూలీలు వస్తుంటారు. కూరగాయలను తరలించడానికి ఆటోలు, ట్రాలీల నిర్వాహకులకు గిరాకీ లభిస్తుంది.


బీర తోటను పరిశీలిస్తున్న రైతులు


డ్రిప్ ద్వారా సాగు చేస్తున్న టమాట

చాలా కాలం నుంచి సాగుచేస్తున్నా




నేను నాకున్న భూమిలో చాలా కాలం నుంచి కూరగాయలు సాగుచేస్తున్నా. ఏ కాలంలో ఏ పంట వేయాలో?, ఏ కూరగాయలు వేస్తే మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందో? ముందే ఊహించి ప్రణాళిక ప్రకారం వేస్తున్నా. దీంతో చాలా వరకు నష్టపోయే పరిస్థితి ఉండదు. రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులపై అందరమూ దృష్టి సారిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా సాగు చేస్తే కూరగాయలలో మంచి లాభాలు పొందవచ్చు. - మాదన కొమురయ్య, రైతు

డ్రిప్‌పై జీఎస్టీ ఎత్తివేయాలి




నేను డిగ్రీ పూర్తి చేశా. ఉద్యోగం వేటలో పడకుండా కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నా. అయితే డ్రిప్, ఇతర వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ పన్ను విధిస్తుండడంతో రైతులు అధిక భారం మోయాల్సి వస్తున్నది. దీంతో మాలాంటి సాధరణ రైతులు పెట్టుబడి పెట్టలేక వెనకంజ వేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం పన్నును చెల్లిస్తున్నా ఇంకా 13 శాతం రైతే భరించాల్సి వస్తుంది. వీటిపై జీఎస్టీ ఎత్తి వేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. -బొర్ర అనిల్, రైతు

కొత్త పద్ధతుల్లో సాగుచేస్తున్నా



మాకున్న భూమిలో చాలా రోజులుగా కూరగాయల పంటలు సాగు చేస్తున్నా. సాంప్రదాయ పంటల కంటే కూరగాయలు పండిస్తే ఎక్కువగా లాభాలు పొందవచ్చు. వంకాయ, టమాట, క్యాబేజీ పంటలు ఎక్కువగా సాగు చేస్తాం. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు మెరుగవుతున్నాం. -వేల్పుల శ్రీనివాస్, స్థానిక రైతు

సేంద్రియ ఎరువులనే వాడుతాం



నేను నాలుగెకరాల్లో కూరగాయలే సాగు చేస్తాను. స్వయంగా తయారు చేసుకున్న సేంద్రియ ఎరువులనే పంటలకు వాడుతాం. ఏవైనా వైరస్‌లు సోకితే చుట్టు పక్కల రైతులతో చర్చించుకుంటూ వ్యాధులకు ఎలాంటి మందులు పిచికారి చేయాలో తెలుసుకుంటాం. ఏ యే సమయాల్లో ఏ పంటలను వేయాలో ముందే ప్రణాళిక తయారు చేసుకుంటాం. - దుండె రాయమల్లు

పార్కుల్లో ఓపెన్ జిమ్‌లు



అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు







కరీంనగర్ నగర ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం నగరపాలక సంస్థ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నది. ఇందులో భాగంగా నగరంలోని అన్ని పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నది. మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు చేయనుండగా అంబేద్కర్ స్టేడియంలో త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. - కార్పొరేషన్, నమస్తే తెలంగాణ

- మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు
- పైలెట్ ప్రాజెక్టుగా అంబేద్కర్ స్టేడియం
- ఇప్పటికే వచ్చిన పరికరాలు
- త్వరలో ప్రారంభోత్సవానికి సన్నాహాలు



నగరంలో ఉదయం పూట వాకింగ్, జాగింగ్‌కు వచ్చే ప్రాంతాలను గుర్తించి ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని గత నెలలో నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ బల్దియా అధికారులకు సూచించారు. ఈ మేరకు వారు ఆయా ప్రాంతాల్లో మొదటి విడతలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. వీటి వల్ల నగర ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించినట్లవుతుందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ జిమ్‌లలో శారీరకంగా చేపట్టే ఎక్సర్‌సైజులకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ వస్తువులను ఎవరైనా వినియోగించుకునేందుకు వీలుంటుంది.

మొదట పది ప్రాంతాల్లో..

ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసేందుకు మొదటి విడతగా నగరంలోని 10 పార్కు స్థలాలు ఏంపిక చేశారు. ఇందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టు కింద నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ఇప్పటికే పరికరాలను ఏర్పాటు చేశారు. వీటిని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మేయర్ వెల్లడించారు. వీటి వినియోగంపై స్థానికుల అభిప్రాయం మేరకు మిగిలిన ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతగా ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల, కశ్మీర్‌గడ్డ, హౌసింగ్‌బోర్డుకాలనీ, అలకాపురికాలనీ, విద్యానగర్, జ్యోతినగర్ ప్రాంతాల్లో సుమారు రూ.5.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నారు.

సాధారణ ప్రజలకు అందుబాటులో..

ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు జిమ్‌లకు వెళ్లే స్థోమత లేని వారికి ఈ ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వీటి వల్ల యువతతో పాటు పెద్దలు కూడా సాధారణ ఎక్సర్‌సైజులు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. వాకింగ్, జాగింగ్ చేసే ప్రాంతాల్లో వీటి కోసం కొంత స్థలం కేటాయించుకొని ఏర్పాటు చేయనున్నారు. అయితే వీటి పర్యవేక్షణపై దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు. ముఖ్యంగా జిమ్ పరికరాలు కూడా అందరూ వినియోగించుకునే ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

మంచి అవకాశం



ప్రభుత్వ స్థలాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగపడతాయి. వేల రూపాయలు వెచ్చించి జిమ్‌లకు వెళ్లలేని వారికి ఒక మంచి అవకాశం. భారీ పరికరాలు ఏర్పాటు చేయకున్నా సాధారణంగా వినియోగించుకునే వాటిని ఏర్పాటు చేయడం వల్ల శారీరకంగా ఎంతో ఉపయోగంగా ఉంటుంది. - ప్రవీణ్

పర్యవేక్షణ ఉండాలి



పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయం. అయితే వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. సామగ్రి చెడిపోకుండా చూసుకోవడం, ఎవరూ ఎత్తుకెళ్లకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలి. ఓపెన్ జిమ్‌లు సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. - రామారావు

యువతకు ఎంతో ఉపయోగం



ఈ ఓపెన్ జిమ్‌లు పేద, సాధారణ యువతకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. శారీరకంగా బలంగా ఉండేందకు ఉపయోగపడతాయి. అన్ని పార్కుల్లో కూడా ఏర్పాటు చేయడంతో పాటు ఆయా కాలనీ వాసుల అభిప్రాయాలు తీసుకొని వారి అవసరాల మేరకు ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. - నారాయణరెడ్డి

శరవేగంగా.. 'టీఎస్‌టీపీపీ'

- దూకుడు పెంచిన ఎన్టీపీసీ
- షెడ్యూల్ ప్రకారం పనులు, ఇప్పటికే 30శాతం పూర్తి
- నిర్మాణంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం
- రక్షణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం
- తాజాగా 'బాయిలర్ ఎరక్షన్' ప్రారంభం
- 2019 అక్టోబర్‌నాటికి అందుబాటులోకి తేవడమే లక్ష్యం



ప్రాజెక్టు మ్యాపును పరిశీలిస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ కోసం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు' నిర్మాణ వేగం పుంజుకుంది. రూ.10,598.98కోట్ల భారీ వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ కేంద్రాన్ని ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ సందర్శించడం మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఇప్పటికే 30శాతం పనులు చకచకా పూర్తికాగా, తాజాగా బాయిలర్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టును వీలైనంత పూర్తిచేయడమే లక్ష్యంగా నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూనే, ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నది. - జ్యోతినగర్

జ్యోతినగర్: రామగుండం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం' పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇది పూర్తయితే ఇప్పటికే 2600 మెగావాట్ల విద్యుదుత్పత్తితో దక్షిణభారత వెలుగుల దివ్వెగా కాంతులీనుతున్న సంస్థ ఖ్యాతి మరింత పెరుగనున్నది. ఈ క్రమంలో 2019 అక్టోబర్ నాటికి ఉత్పత్తి దశలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీపీసీ ముందుకుసాగుతున్నది. నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ షెడ్యూల్ ప్రకారం పనులు చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం 2016 జనవరి 29 జీరో తేదీగా మొదలుకాగా, ఇప్పటివరకు 30శాతం మేర పూర్తయింది. ఆయా విభాగాల్లో సివిల్ పనులు చివరి దశకు చేరుకోగా, ప్రస్తుతం ప్రధాన పనులు మొదలయ్యాయి. ఇటీవల జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో భాగంగా ఈ ప్రాజెక్టును సందర్శించడంతో మరింత వేగవంతమయ్యాయి. ప్రధానమైన టర్బన్ జనరేటర్, స్టీమ్ జనరేటర్ నిర్మాణ పనులు అవార్డు పొందిన బీహెచ్‌ఈఎల్, అల్‌స్టోం కంపెనీలు ఫౌండేషన్‌లో ఇప్పటికే కాంక్రీట్ పనులు పూర్తిచేశాయి.

బాయిలర్ పనులకు శ్రీకారం..

నేలబారు పునాది, పిల్లర్లు తదితర పనులు పూర్తికావడంతో రెండు యూనిట్లకు సంబంధించిన బాయిలర్లు నెలకొల్పేందుకు ఎన్టీపీసీ అధికారులు ఇటీవల భూమి పూజ చేశారు. ఇప్పటికే టర్బన్ జనరేటర్‌కు స్ప్రింగ్‌లను అమర్చిన అధికారులు మరో పక్క ఐడీ ఫ్యాన్ నిర్మాణం, ఈఎస్‌పీ ఎరక్షన్, బాయిలర్ కాంక్రీట్ పనులు పూర్తి కావడంతో ప్రధాన బాయిలర్ నెలకొల్పే పనులకు శ్రీకారం చుట్టారు. మరో పక్క బ్యాలెన్స్ ఆఫ్ ప్లాంటు(బీఓపీ)తోపాటు మూడో దశ పనులు సీహెచ్‌పీ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు(డబ్ల్యూటీపీ), డీఎం ప్లాంటుతో పాటు తదితర పనులను టాటా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వేగంగా చేస్తున్నది. ఈ క్రమంలో కీలక స్టీమ్ జనరేటర్ బాయిలర్ నెలకొల్పేందుకు చేపట్టిన పనులను ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ దూబే ఇటీవల ప్రారంభించారు.

ప్రాజెక్టు మైలు రాయి

ఆంధ్రప్రదేశ్ చట్టం ప్రకారం తెలంగాణకు కేటాయించిన 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఫేస్-1 కింద 1600 మెగావాట్ల యూనిట్ల నిర్మాణానికి 2015, మే23న అభిప్రాయ సేకరణ జరిగింది. ఇక్కడ విద్యుదుత్పత్తికి కావాల్సిన బొగ్గు దిగుమతి కోసం ఒడిషాలోని మందాకిని'బి' కోల్ మైన్ నుంచి 2015 సెప్టెంబర్‌లో అనుమతి వచ్చింది. ఇక అదే ఏడాది అక్టోబర్‌లో ప్రాజెక్టుకు కావాల్సిన నీటిని స్థానిక ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తరలించేందుకు ఒప్పందం జరిగింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి 2016, జనవరి18న తెలంగాణ లిమిటెడ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థతో ఒప్పందం కుదిరింది. నిర్మాణానికి 2016 జనవరి 20న పర్యావరణ అనుమతులు రాగా, అదే ఏడాది అదే నెల 29 జీరో తేదీగా ఎన్టీపీసీ అధికారులు నిర్ణయించారు. ఇక చివరగా 2016 అక్టోబర్7న ప్రధాని మోదీ హైదరాబాద్ నుంచి రిమోట్ ద్వారా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

పనులను వేగవంతంగా చేస్తున్న ఎన్టీపీసీ యాజమాన్యం అదే సమయంలో భద్రతా నియమాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు ప్రాజెక్టులోని ఒక్కో పని ప్రాంతంలో ఒక సేఫ్టీ ఆఫీసర్ చొప్పున ఆయా ప్రాంతాల్లో రక్షణ చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే, కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల నుంచి నిత్యం పర్యవేక్షిస్తున్నారు. రక్షణ నియమాలు పాటించాలని సూచిస్తూ ప్రతి రోజూ తెలంగాణ సైట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లోని సురక్ష కేంద్రంలో ప్రాజెక్టు ఏజెన్సీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తూ, హెల్మెట్, బూట్లు, చేతి బ్లౌజ్‌లు, మాస్క్‌లు అందజేసి విధులకు పంపుతున్నారు.



పూర్తయిన ఐడీ ఫ్యాన్ సివిల్ పనులు



స్టీమ్ జనరేటర్(బయిలర్) పస్ట్ కాలమ్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ ఈడీ పూజలు

కూరగాయలు C/O తిమ్మాపూర్



ఫెన్సింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న బీర



డ్రిప్ ద్వారా సాగవుతున్న మిర్చి

- కొత్త పద్ధతులతో లాభాల బాట
- సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు
- ఆదర్శంగా నిలుస్తున్న రైతులు

తీరొక్క కూరగాయల పంటలకు కేరాఫ్‌గా నిలుస్తున్నది తిమ్మాపూర్ గ్రామం. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ.. సరి కొత్త పద్ధతులతో సాగు చేస్తూ.. సేంద్రియ ఎరువులు వాడుతూ.. అధిక దిగుబడులు సాధిస్తున్నారు ఈ గ్రామ రైతులు. - తిమ్మాపూర్ రూరల్



మార్కెట్‌కు తరలించడానికి సిద్ధంగా ఉన్న కూరగాయలు



సాగవుతున్న దొండ

మారుతున్న కాలానికనుగుణంగా వ్యవసాయంలో సాగు విధానాన్ని మార్చుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు తిమ్మాపూర్ గ్రామ రైతులు. మెట్ట ప్రాంతం కావడంతో నీటి వృథా కాకుండా డ్రిప్‌తో పాటూ మల్చింగ్ విధానంలో సేంద్రియ ఎరువులు వాడుతూ కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. పెన్సింగ్ విధానంలో తీగ జాతులు వేస్తున్నారు. సాంప్రదాయ పంటలకు ఎకరాకు వాడే నీటిని డ్రిప్ ద్వారా నాలుగెకరాల్లో కూరగాయలు పండించవచ్చని చెబుతున్నారు.

ఒక్కో రైతు.. ఒక శాస్త్రవేత్త

గ్రామంలోని రైతులు కూరగాయల పంటలపై పూర్తి అనుభవం సాధించారు. పంటకు ఏదైనా వ్యాధి సోకినపుడు ఆ వైరస్ గురించి క్షుణ్ణంగా పరిశీలన చేస్తారు. ఏ మందులను పిచికారి చేస్తే నయమవుతాయో, పంటల దిగుబడి ఎలా పెరుగుతుందో? అనే అంశాలు వారికి వారే పరిశోధన చేసుకుంటూ శాస్త్రవేత్తలుగా మారుతున్నారు. కూరగాయలు ఏ సమయంలో పండిస్తే మార్కెట్లో వాటికి డిమాండ్ ఉంటుందో? అవగాహన కలిగి ఉంటారు. పురుగుల మందులు కాకుండా వారు స్వయంగా తయారు చేసుకున్న మందులను పిచికారి చేసుకుంటూ పంటలను సంరక్షించుకుంటున్నారు. మందులకు ఎక్కువ పెట్టుబడులు కాకుండా ఉండడంతో పాటూ భూమిని కాలుష్యం, రసాయనాల భారి నుంచి రక్షించుకుంటున్నారు.

350 ఎకరాల్లో సాగు

తిమ్మాపూర్‌లో 350 ఎకరాల్లో రైతులు కూరగాయలు పండిస్తున్నారు. ఎక్కువగా టమాట, మిర్చి, క్యాబేజీ, వంకాయ, బబ్బెర, తీగజాతులైన బీర, దొండ, సోర, కాకర సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.20వేల వరకు పెట్టుబడి పెడుతూ, వ్యవసాయ, ఉద్యనవన శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తున్నారు. సాగులో మెలకువలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పండించిన కూరగాయలను కరీంనగర్ మార్కెట్‌కు తరలిస్తున్నారు.

పట్టభద్రులే..రైతులు

మండలంలో కూరగాయల సాగు చేసేవారు అధికంగా పట్టభద్రులైన యువకులే. ఉన్నత చదువులకు వెళ్తూనే ఖాళీ సమయాలల్లో తమ పొలాల్లో పనులను చేసుకుంటున్నారు. సాంప్రదాయంగా వస్తున్న కూరగాయల పంటలను చూస్తూ పెరిగి, ఇప్పుడు సరికొత్త సాంకేతిక పద్ధతులతో సాగు చేస్తున్నారు.

కూలీలకు చేతినిండా పని

చాలా గ్రామాల్లో కేవలం వరి నాట్లు, కలుపులున్నప్పుడే కూలీలకు పని ఉంటుంది. మిగిలిన రోజుల్లో ఇతర గ్రామాలకు వలస వెళ్లడం లేదా ప్రభుత్వం కల్పించే ఉపాధి పనికి వెళ్లడం కనిపిస్తుంది. కానీ తిమ్మాపూర్‌లో మాత్రం అందుకు భిన్నంగా కూలీలకు ఏడాదిపాటూ పని దొరుకుతుంది. అందరూ ఎక్కువగా కూరగాయ పంటలే సాగు చేస్తుండడంతో మొక్కలు నాటిన నాటి నుంచి కాత అయిపోయే దాక ఏదో ఒక విధంగా పని దొరుకుతుంది. ఇతర గ్రామాల నుంచి కూడా అప్పుడప్పుడు కూలీలు వస్తుంటారు. కూరగాయలను తరలించడానికి ఆటోలు, ట్రాలీల నిర్వాహకులకు గిరాకీ లభిస్తుంది.



బీర తోటను పరిశీలిస్తున్న రైతులు



డ్రిప్ ద్వారా సాగు చేస్తున్న టమాట

చాలా కాలం నుంచి సాగుచేస్తున్నా



నేను నాకున్న భూమిలో చాలా కాలం నుంచి కూరగాయలు సాగుచేస్తున్నా. ఏ కాలంలో ఏ పంట వేయాలో?, ఏ కూరగాయలు వేస్తే మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందో? ముందే ఊహించి ప్రణాళిక ప్రకారం వేస్తున్నా. దీంతో చాలా వరకు నష్టపోయే పరిస్థితి ఉండదు. రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులపై అందరమూ దృష్టి సారిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా సాగు చేస్తే కూరగాయలలో మంచి లాభాలు పొందవచ్చు. - మాదన కొమురయ్య, రైతు

డ్రిప్‌పై జీఎస్టీ ఎత్తివేయాలి



నేను డిగ్రీ పూర్తి చేశా. ఉద్యోగం వేటలో పడకుండా కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నా. అయితే డ్రిప్, ఇతర వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ పన్ను విధిస్తుండడంతో రైతులు అధిక భారం మోయాల్సి వస్తున్నది. దీంతో మాలాంటి సాధరణ రైతులు పెట్టుబడి పెట్టలేక వెనకంజ వేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం పన్నును చెల్లిస్తున్నా ఇంకా 13 శాతం రైతే భరించాల్సి వస్తుంది. వీటిపై జీఎస్టీ ఎత్తి వేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. -బొర్ర అనిల్, రైతు

కొత్త పద్ధతుల్లో సాగుచేస్తున్నా



మాకున్న భూమిలో చాలా రోజులుగా కూరగాయల పంటలు సాగు చేస్తున్నా. సాంప్రదాయ పంటల కంటే కూరగాయలు పండిస్తే ఎక్కువగా లాభాలు పొందవచ్చు. వంకాయ, టమాట, క్యాబేజీ పంటలు ఎక్కువగా సాగు చేస్తాం. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు మెరుగవుతున్నాం. -వేల్పుల శ్రీనివాస్, స్థానిక రైతు

సేంద్రియ ఎరువులనే వాడుతాం



నేను నాలుగెకరాల్లో కూరగాయలే సాగు చేస్తాను. స్వయంగా తయారు చేసుకున్న సేంద్రియ ఎరువులనే పంటలకు వాడుతాం. ఏవైనా వైరస్‌లు సోకితే చుట్టు పక్కల రైతులతో చర్చించుకుంటూ వ్యాధులకు ఎలాంటి మందులు పిచికారి చేయాలో తెలుసుకుంటాం. ఏ యే సమయాల్లో ఏ పంటలను వేయాలో ముందే ప్రణాళిక తయారు చేసుకుంటాం. - దుండె రాయమల్లు

మహిళా శక్తి గొప్పది

- విద్యతోనే ఆర్థికాభివృద్ధి
- అందరూ చదువుకోవాలి
- మంచి సమాజానికి పాటుపడాలి
- మంత్రి ఈటల రాజేందర్ సతీమణి జమున పిలుపు
- ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు



హుజూరాబాద్: మాట్లాడుతున్న ఈటల జమున



జమ్మికుంట: ఈటల జమునను సన్మానిస్తున్న మహిళలు

హుజూరాబాద్, నమస్తే తెలంగాణ/ జమ్మికుంట: సమాజంలో మహిళా శక్తి గొప్పదనీ, అందరూ చదువుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ సతీమణి జమున పిలుపునిచ్చారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల అక్షరాస్యత కోసం పాటుపడిన మహానుభావురాలు, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే 187వ జయంత్యుత్సవాలను హుజూరాబాద్ పట్టణంలోని జ్యోతిబా పూలే చౌరస్తాలో స్వేరో ఇంటర్నేషనల్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, అలాగే జమ్మికుంటలోని రాధా కృష్ణ మినీ ఫంక్షన్ హాల్‌లో సెంటర్ ఫర్ అంబేద్కర్ మిషన్ నిర్వాహకుడు మారెపల్లి భిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి సతీమణి జమున హాజరయ్యారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేశారు. అనంతరం ఏర్పాటు ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. విద్యతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని పేర్కొన్నారు. సమాజంలో దురాచారాలను రూపుమాపాలన్నారు. మహిళల విద్య కోసం నాడు పూలే దంపతులు చేసిన కృషిని కొనియాడారు. మహానుభావులను స్మరించుకోవాలని సూచించారు. వారి అడుగుజాడల్లో నేటి సమాజం నడుచుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సావిత్రిబాయిపూలే ఆశయాలు నెరవేర్చినవారమవుతామనీ, పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. పూలే జయంతి వేడుకలను నిర్వహిస్తున్న సెంటర్ ఫర్ అంబేద్కర్ మిషన్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమాలతో పాటు మహనీయుల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులను, అధ్యాపకులను, సాక్షర భారత్ ఎంసీవోలను, వీసీవోలను, మహిళా సంఘాల లీడర్లను, మహిళలను ఘనంగా సన్మానించారు. తర్వాత జమునను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ రాజేశ్వర్‌రావు, నగర, మార్కెట్ చైర్మన్లు వడ్లూరి విజయ్‌కుమార్, ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, రమేశ్, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, సాక్షర భారత్ అధికారి జయశంకర్, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, జేఏసీ నాయకులు ఆవునూరి సమ్మయ్య, వంగల హన్మంత్‌గౌడ్, హుజూరాబాద్ టీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ ఖాలీక్‌హుస్సేన్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాంపెల్లి సమ్మయ్య, రాష్ట్ర అవార్డు గ్రహీత అనురాధ, ప్రిన్సిపాల్ సత్యలక్ష్మి, స్వేరోస్, నాయకులు సురేందర్ రెడ్డి, రవీందర్, భిక్షపతి, శ్రీనివాస్, రాజేందర్, మహిళా కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, పలు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్ రూరల్: మండలంలోని కందుగుల గ్రామ పంచాయతీ ఆవరణలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను సర్పంచ్ ఇమ్మడి సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు రజిత, పద్మ, స్వరూప, ఆశా కార్యకర్తలు గడిపే స్వరూప, బెల్లి స్వప్న, నాయకులు మాదవరెడ్డి, శీలం కుమార్, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కనకరాజం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా మండలంలోని టేకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు జమునను సహచరులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రీబాయి సేవలను కొనియాడారు. హెచ్‌ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ రూరల్: కందుగులలో..



ఇల్లందకుంట: టేకుర్తిలో ఉపాధ్యాయురాలికి సన్మానం

హుజూరాబాద్

ntnews.com ntkarimnagar.com

మంత్రి పర్యటన నేడు

హుజూరాబాద్ రూరల్: హుజూరాబాద్‌లో గురువారం మంత్రి ఈటల రాజేందర్ పర్యటించనున్నారు. హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లిలో ఉదయం 9గంటలకు డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. 10 గంటలకు రాంపూర్‌లో డబుల్ బెడ్ రూం ఇండ్లకు శంకుస్థాపన చేయనున్నారు.

'పర్యటన విజయవంతం చేయాలి'

ఇల్లందకుంట: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పర్యటించనున్నారనీ, ఈ పర్యటనను విజయవంతం చేయాలని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, దేవాలయ చైర్మన్ ఎక్కటి సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని శ్రీరాములపల్లి, బుజూనూర్, చిన్నకోమిటిపల్లి గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్ద లచ్చయ్య, నాయకులు నారాయణ, రవీందర్, వేణు, రమేశ్, వీరారెడ్డి, మల్లయ్య, సంపత్, లక్ష్మయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

సైదాపూర్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్ అన్నారు. మండలంలోని జాగీర్‌పల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్థులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. 'నేను సైతం' కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ తొంట రవీందర్, మాజీ ఎంపీపీ కామని వీరేశం, ఉప సర్పంచ్ బొల్లవేని శంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ రవీందర్

వీణవంక: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను తహసీల్దార్ తూము రవీందర్ బుధవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్‌లోని గదులు, వంటశాలలు, బాత్రూమ్‌లను పరిశీలించారు. హాస్టల్ పని తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ, హాస్టల్ తనిఖీ సమయంలో వార్డెన్, మేటి, వంట మనిషి ఎవరూ లేరన్నారు. నైట్‌వాచ్‌మెన్ భార్య విద్యార్థులకు భోజనం వండిపెట్టినట్లు విద్యార్థులు తెలిపారని చెప్పారు. మూడు రోజులుగా గుడ్డు ఇవ్వలేదని చెప్పారని తెలిపారు. మొత్తం 74 మంది విదార్థులకు గాను కేవలం 24 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తహసీల్దార్ రవీందర్ పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్‌ఐ శ్రీలత, తదితరులు ఉన్నారు.

'సర్పంచ్ ఎన్నికలను ప్రత్యక్షంగా నిర్వహించాలి'



మాట్లాడుతున్న టీపీసీసీ కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి

సైదాపూర్: సర్పంచ్ ఎన్నికలను ప్రత్యక్షంగానే నిర్వహించాలని టీపీసీసీ కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యక్ష ఎన్నికలతోనే గ్రామాల్లో పారదర్శక పాలన ఉంటుందన్నారు. పార్టీలకతీతంగా సర్పంచ్ ఎన్నికలను ప్రత్యక్షంగా జరిపేందుకు సహకరించాలన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వెన్నంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి, సోమారం గ్రామానికి చెందిన చంద్రయ్య ఇటీవల వేర్వేరు కారణాలతో చనిపోగా వారి కుటుంసభ్యులను టీపీసీసీ కార్యదర్శి పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, సర్పంచ్ పంతంగి అరుణరవీందర్, ఎంపీటీసీ బైరి రాజు, నాయకులు అబ్బిడి రవీందర్‌రెడ్డి, మునిగంటి సంతోష్, మాడెపు రాహుల్, కుమార్, రవి, సందీప్, రమేశ్, అనిల్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

హుజూరాబాద్ రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామ సమీపంలో బుధవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. జమ్మికుంట మండలం విలాసాగర్ సమీపంలోని మానేర్ నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో హుజూరాబాద్‌కు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌ఐ లింగారెడ్డి తెలిపారు. రెండు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు నేతల పరామర్శ

వీణవంక: మండలంలో ఇటీవల వేర్వేరు కారణాలతో ముగ్గురు మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ బుధవారం పరామర్శించారు. ఎల్బాక గ్రామానికి చెందిన పోలు శివాజీ ముదిరాజ్, చల్లూరు గ్రామానికి చెందిన గడ్డం కుమార్, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పోరెడ్డి కోమాల్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అలాగే మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయ జేఏసీ కన్వీనర్ దాసారపు ప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా, పరామర్శించారు. వారి వెంట నేతలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

జమ్మికుంట: పట్టణ పరిధిలోని మోత్కులగూడెంకు చెందిన మాజీ ఎంపీటీసీ యేబూషి ప్రభాకర్(50) బుధవారం ఉదయం మృతి చెందగా, ఆయన అంతిమ యాత్రలో మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని మాచినపల్లి గ్రామానికి చెందిన బాలుడు చందు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మంత్రి, ఎంపీ పరామర్శించారు. అంతకుముందు మండలంలోని కోరపల్లి గ్రామంలో యువరైతు సుంకిశాల సుధీర్‌రావు పొలం దున్నుతుండగా, ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మంత్రి సతీమణి జమున పరామర్శించారు. ఆర్థిక సహాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులున్నారు.

నాలుగు గ్రామాల్లో గ్రామసభలు

సైదాపూర్: మండలంలోని దుద్దనపల్లి, ఎల్లంపల్లి, రాంచంద్రాపూర్, గొడిశాలలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో చేసిన తీర్మానాలు, ఆదాయ వ్యయాలు, గ్రామంలో పన్నుల వసూళ్ళు, ప్రభుత్వ పథకాల వివరాలు, కావల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ మహేందర్‌రావు, సర్పంచులు సోమారపు రాజయ్య, పోగు రమేశ్, ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



దుద్దనపల్లిలో గ్రామసభలో ప్రజాప్రతినిధులు, అధికారులు

నీటి విడుదలపై హర్షం



సత్యనారాయణరెడ్డి

హుజూరాబాద్ రూరల్: ఎల్‌ఎండీ నుంచి ఆయకట్టుకు నీటిని విడుదల చేయడంపై తుమ్మనపల్లి సింగిల్ విండో చైర్మన్ ఏనుగు సత్యనారాయణరెడ్డి హర్షం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వాలు సమయానికి ఏ రోజు నీటిని విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సమావేశంలో టీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బేతి రాజిరెడ్డి, గ్రామ సమన్వయ సమితి సభ్యులు యాళ్ల శ్రీనివాస్‌రెడ్డి, చిరంజీవరెడ్డి, కాసిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, రాజయ్య, నాయకులు యాళ్ల రాజేశ్వర్‌రెడ్డి, నిమ్మల స్వామిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎస్సీసెల్ మండల అధ్యక్షుడిగా సుధాకర్



దొంత సుధాకర్

సైదాపూర్: కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా వెన్కేపల్లి సర్పంచ్ దొంత సుధాకర్ ఎన్నికయినట్లు కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉప్పరి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పార్టీ పటిష్టానికి కృషిచేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లేని రవీందర్‌రావు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

హుజూరాబాద్

ntnews.com ntkarimnagar.com

దేవాలయ అభివృద్ధిపై సమీక్షా సమావేశం



మాట్లాడుతున్న దేవాలయ చైర్మన్ ఎక్కటి సంజీవరెడ్డి

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం దేవాలయ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల కోసం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ ...దేవాలయ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో చర్చించామన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు వసతులు, సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించామన్నారు. తీర్మానాలను ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌కు అందజేస్తామన్నారు. సమావేశంలో ఈఓ సులోచన, దేవాలయ డైరెక్టర్లు కంచర్ల రవి, కనుకుంట్ల అరవింద్, తాళ్ళపెల్లి శ్రీలత, మోటం విష్ణుమూర్తి, జున్నుతుల శంకర్‌రెడ్డి, రేనుకుంట్ల రవీందర్, చిటుమల్ల శ్రీమన్నారాయణ, పంజాల సంతోష్, శేషం రామాచార్యులు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వకుళాభరణం

హుజూరాబాద్ రూరల్: రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్‌కు బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.



ఈటలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వకుళాభరణం

తహసీల్దార్... ఉపాధ్యాయుడైన వేళ



విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ బావూసింగ్

జమ్మికుంట: తహసీల్దార్ ఉపాధ్యాయుడుగా మారారు. బుధవారం మండల తహసీల్దార్ బావూసింగ్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్(బాలుర)పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను చూశారు. వంటగదులు, తయారీ, సామాగ్రి, కూరగాయలు, పండ్లు, తదితరలన్నీ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికలను చూశారు. తర్వాత తరగతి గదుల్లో ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. సబ్జెక్టుల్లో ఉన్న అంశాలను కొన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధన అందుతున్న తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఉపాధ్యాయుల బోధనపై ఆయన సంతృప్తి చెందారు. ఆయనతో పాటు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

ఫాం పాండ్స్ నిర్మించుకోవాలి



టేకుర్తిలో మాట్లాడుతున్న రాజయ్య

ఇల్లందకుంట: రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ భూముల్లో ఫాం పాండ్స్ నిర్మించుకోవాలని సాక్షర భారత్ కోఆర్డినేటర్ రాజయ్య సూచించారు. గురువారం మండలంలోని టేకుర్తి గ్రామంలో గ్రామ కార్యాచరణ కమిటీ, స్వయం సహాయక సంఘాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫాం పాండ్స్ ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. భూసారం వరదకు కొట్టుకుపోకుండా కాపాడుకోవచ్చున్నారు. పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహిపాల్, కార్యదర్శి అబ్దుల్‌వాజిద్, కమిటి సభ్యులు,వీసీఓ రాజేందర్, రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే ధ్యేయం

- వీణవంకకు జలహారం ఏర్పాటు చేస్తాం
- కరువు లేని మండలంగా తీర్చిదిద్దుతాం
- ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్
- ఎంపీ వినోద్‌కుమార్‌తో కలిసి మండలంలో రూ.12 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
- 'డబుల్' ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

వీణవంక: దేశానికి వెన్నెముకైన రైతును రాజును చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదనీ, నిధులకు వెనుకాడకుండా భారీ వ్యయంతో ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మండలంలోని గంగారంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు, వల్భాపూర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే వీణవంక నూతన గ్రామ పంచాయతీ భవనం, చెక్‌డ్యాంలతోపాటు వంతెనను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి నుంచి కల్వల ప్రాజెక్ట్ వరకు నాలుగు చెక్‌డ్యాంలను నీటితో నింపి కళకళలాడే జలహారాన్ని వీణవంక మండలానికి ఏర్పాటు చేస్తామన్నారు. తాము పంటలను తప్ప పైసలను ఎప్పుడూ చూడలేదన్నారు. వీణవంక కల్వల ప్రాజెక్ట్ తెగిపోతుందన్నపుడు అర్ధరాత్రి వరకు ప్రజల వెంట ఉండి సమస్యను పరిష్కరించామని పేర్కొన్నారు. తానున్నంత వరకు వీణవంక వాగును ఎండిపోనివ్వనని హామీ ఇచ్చారు. కరువు లేని మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎస్‌ఆర్‌ఎస్‌పీ ద్వారా సాగు నీటిని అందించి ఇబ్బందులు లేకుండా చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఒకప్పుడు కరెంట్ ఎప్పుడస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక రాత్రింబవళ్ళు మోటార్ల దగ్గర ఎదురు చూసే వాళ్ళనీ, నేడు ఆ బాధలేదని పేర్కొన్నారు. గోదావరి నదిపై ప్రాజెక్టులు నిర్మించి నీటిని సాగు భూములకు మళ్లిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. వచ్చే ఆరు నెలల కాలంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందించబోతున్నామని తెలిపారు. అంతేకాక మండలంలోని 20 గ్రామపంచాయతీల్లోని అర్హులైన వారందరికీ వచ్చే ఉగాది వరకు డబుల్ బెడ్ రూమ్ పథకం ద్వారా ఇండ్లను నిర్మించి ఇస్తామన్నారు.

ప్రజల దీవెనల వల్లే ముందుకెళ్తున్నాం: ఎంపీ వినోద్

ప్రజల దీవెనల వల్లే తాము ముందుకెళ్తున్నామని ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. సమైక్య రాష్ట్రంలో 60 ఏళ్ళ పాలనలో సాధ్యంకాని అభివృద్ధిని కేవలం మూడేళ్ళలో చేసి చూపామని గుర్తుచేశారు. రాష్టాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపామన్నారు. కనురెప్పపాటు కూడా కరెంట్ పోకుండా సరఫరా చేస్తున్నామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్ర జయ, జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, సింగిల్‌విండో చైర్మన్ సాధవరెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొర్రె రాజమౌళి, సర్పంచులు చిన్నాల అయిలయ్య, పుల్లూరి కుమార్, పోలు రేణుక, కాదాసి రాజమల్లు, ఎంపీటీసీలు రమేశ్, శంకర్, రవీందర్‌రావు, సరిత, కొమురయ్య, నాయకులు మోటం వెంకటేశ్, గౌతంరెడ్డి, విష్ణు, రాజు, సమ్మయ్య, బుచ్చయ్యగౌడ్, అధికారులు పాల్గొన్నారు.



వంతెన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటల, ఎంపీ వినోద్



సభకు హాజరైన ప్రజలు

కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి, ఎంపీ

జమ్మికుంట: రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ వినోద్‌కుమార్ బుధవారం సాయంత్రం జమ్మికుంట పట్టణంలోని బస్ స్టేషన్‌లో జమ్మికుంట–హైదరాబాద్‌కు వెళ్లే రెండు సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించారు. బస్సుల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి, ఎంపీకి ఆర్టీసీ ఆర్ఎం చంద్రశేఖర్, హుజూరాబాద్ డీఎం ధరమ్‌సింగ్, తహసీల్దార్ బావూసింగ్, తదితరులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేశారు. బస్సుల ప్రారంభం అనంతరం మంత్రి, ఎంపీ బస్సులో ఎక్కారు. అందులో కూర్చున్నారు. మంత్రి బస్సును స్టార్ట్ చేసి నడిపించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్‌రావు, రమేశ్, రామస్వామి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న మంత్రి, ఎంపీ

దుద్దనపల్లిలో ఘనంగా పడిపూజ

సైదాపూర్: మండలంలోని దుద్దనపల్లి గ్రామంలో అయ్యప్ప పడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని రంగు రంగుల పూలతో అలంకరించారు. పూజించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కేతిరి వెంకటస్వామిరెడ్డి, స్వాములు గుండారపు ప్రశాంత్, అనిల్, శ్రీనివాస్, శ్రీధర్, స్వాములు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

మత్స్య కార్మికుల వివరాల సేకరణ



వివరాలు సేకరిస్తున్న మత్స్యశాఖ సహాయకులు

సైదాపూర్: మండలంలోని వెన్నంపల్లి, పెర్కపల్లి గ్రామాల్లో మత్స్యకార్మికుల వివరాలను మత్స్యశాఖ సహాయకులు రాజు, శ్రీకృష్ణ బుధవారం సేకరించారు. గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటల వివరాలు, వాటి విస్తీర్ణం, మత్స్యసంపదపై ఆధారపడిన వారి జీవన స్థితిగతుల వివరాలను సర్వే చేశారు. కార్యక్రమంలో వెన్నంపల్లి ఎంపీటీసీబైరి రాజు, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు పెసరు కుమారస్వామి, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పోలు ప్రవీణ్‌కుమార్, పెరుకపల్లి అధ్యక్షుడు గోనెల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మి శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి

లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్

వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ -పంజాగుట్ట
10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI EXTREME టివోలి - సికింద్రాబాద్
1.50, 7.50, 10.40 PM

MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్
11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా
10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 6.00, 9.15 PM

ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్
11.00, 2.00, 6.00, 9.00

మెగా - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా
11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల
11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ
11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం
11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్
11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ -అల్వాల్
11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ
11.15, 2.15, 6.15, 9.15

సుష్మ - వనస్థలిపురం
11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి
11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్
11.00, 2.00, 6.00, 9.00

BR హైటెక్ - మాదాపూర్
11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి
11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్
11.15, 2.15, 9.00PM

సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00, 2.00, 6.00, 9.00

SV సినీపార్క్ - పటాన్‌చెరు
11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్
11.00, 2.00, 6.00, 9.00

జగదాంబ - ఘట్‌కేసర్
11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్
11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం
11.00, 2.00, 6.00, 9.00

శివరంజని - ఇస్నాపూర్
11.00, 2.00, 6.00, 9.00

జ్యోతి - ఐడిఎ బొల్లారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - అలియాబాద్
11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి

సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

నేర రహిత మండలంగా తీర్చిదిద్దండి

- చొప్పదండి సీఐ రమేశ్
- వెదురుగట్టలో గ్రామ సందర్శన



మాట్లాడుతున్న సీఐ రమేశ్

చొప్పదండి,నమస్తేతెలంగాణ: చొప్పదండిని నేరరహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ రమేశ్ పేర్కొన్నారు. మండలంలోని వెదురుగట్టలో సీపీ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు నేనుసైతం కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామ సందర్శన నిర్వహించారు. గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి శాంతి భద్రతల సమస్యల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ముందుకువచ్చి 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్, సర్పంచ్ పంతంగి ప్రభాకర్, ఎంపీటీసీ శ్యాం, మాజీ సర్పంచ్ గుడిపాటి వెంకటరమణారెడ్డి, నాయకులు కోయడ రవి, హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

జగిత్యాల టౌన్ : జగిత్యాలలో ఎరువుల అమ్మకాలు ఈ-పోస్ యంత్రాల ద్వారా ఎరువుల డీలర్లు నిర్వహిస్తున్నారా లేదా అని బుధవారం ఏడీఏ రాజేశ్వర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా జగిత్యాల వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో 1500 క్వింటాళ్ల వివిధ రసాయన ఎరువులను రైతులు ఆధార్ కార్డు ద్వారా కొనుగోలు చేశారు. ఇప్పటివరకు పీఓఎస్ మిషన్‌లో ఎక్కడా సమస్యలు రాలేదు. ఈ పీఓఎస్ ద్వారా ఎరువులు అమ్మినప్పటికీ సంబంధిత డీలర్ తప్పనిసరిగా ఎఫ్‌సీఓ చట్టం ప్రకారం నిలువ పుస్తకాన్ని, రోజు వారీగా ఎరువుల నిల్వలను సంబంధిత వ్యవసాయ అధికారులకు వివరాలను ఇవ్వాలన్నారు. అదేవిధంగా ధరల సూచికలను, ఎరువుల నిల్వలను తెలుపు బోర్డులను తప్పనిసరిగా ఉంచాలి. ఈపీఓఎస్ మిషన్ ద్వారా కాకుండా ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటూ, ఎరువుల లైసెన్సును రద్దు చేస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ-పీఓఎస్ యంత్రం ద్వారానే ఎరువులను అమ్మాలి

మేడిపల్లి : ఆధార్‌కార్డుతోని ఈ-పీఓఎస్ యం త్రం ద్వారానే ఎరువులను రైతులకు అమ్మాలని ఏడీఏ రాజేశ్వర్ అన్నారు. బుధవారం మేడిపల్లి మండలకేంద్రంతోపాటు మండలంలోని కట్లకుం ట గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో ఆధార్ కార్డుతోని ఈ-పీఓఎస్ యంత్రం ద్వారా విక్రయి స్తున్న ఎరువులను ఏడీఏ రాజేశ్వర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 నుంచి ఆధార్‌కార్డు ద్వారా ఎరువులను విక్రయిస్తున్నారనీ, ఇప్పటి వరకు ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు, సమస్యలు రాలేవని తెలి పారు. ఈ-పీఓఎస్ ద్వారా ఎరువులు అమ్మినా సంబందిత డీలర్లు ఎఫ్‌సీఓ చట్టం ప్రకారం నిలువ పుస్తకం, స్టాక్ రిజిష్టర్‌లతోపాటు రోజూవారీ ఎరు వుల నిల్వల వివరాలను సంబందిత వ్యవ సాయ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. ఈ-పీఓఎస్ యంత్రం ద్వారా కాకుండా నేరుగా రైతులకు ఎ రువులను అమ్మితే ఎరువుల లైసెన్స్‌ను రద్దు చే స్తూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టా మని హెచ్చరించారు. గత మూడు రోజుల నుంచి జగిత్యాల వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో 1,500 క్వింటాళ్ల ఎరువులను ఆధార్‌కార్డుతోనే రైతులకు అమ్మడం జరిగిందని తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

కోరుట్ల: మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో డిసెంబర్ 31న రాత్రి జరిగిన ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకుని ఫిర్యాదు చేయడంతో ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ బుధవారం తెలిపారు. కాగా ఓ వర్గంలోని ఐదుగురిపై దాడి కేసు మరోవర్గానికి చెందిన ఓ వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కోరుట్ల: మండలంలోని సంగెం శివారులోని ఓ మామిడితోటలో పేకాడుతున్న 10మందిని మంగళవారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్ఐ రవికుమార్ బుధవారం తెలిపారు. కాగా పేకాటరాయుళ్ల నుంచి రూ.25,920 స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టు తరలించినట్లు వివరించారు.

నల్లగొండలో గ్రామసభ

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: మండలంలోని నల్లగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం చేపట్టాల్సిన పనులపై తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దన్నమనేని సునీత, ఎంపీటీసీ దన్నమనేని శోభ, పంచాయతీ కార్యదర్శి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.



గ్రామ సభలో పాల్గొన్న ట్రైనీ కలెక్టర్ ప్రావీణ్య

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్ : ఢిల్లీలోని ఛత్రపతి శివాజీ స్టేడియంలో ఈనెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే ఎస్‌జీఎఫ్ అండర్-19 ఏళ్ల జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు నగరానికి చెందిన ట్రినిటీ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు మద్దెల నారాయణ తెలిపారు. ఇటీవల జగిత్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో కళాశాలకు చెందిన సావిక, అఖిలలు ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. కళాశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులను ట్రినిటీ కళాశాలల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పవన్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

ఎస్ఐకి శుభాకాంక్షలు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎల్ఎండీ ఎస్ఐ వెంకటేశ్వర్లుకు మండల గౌడ సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో గౌడ సంఘం నాయకులు మాచర్ల అంజయ్యగౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, నోముల తిరుపతిగౌడ్, నోముల రాకేశ్, తాళ్లపల్లి రమేశ్, బైరి రాజు, తదితరులున్నారు.



ఎస్ఐకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

ట్రాలీ ఆటో ఢీకొని చిన్నారి మృతి

వెల్గటూర్ మండలం కొత్తపేటలో విషాదం

వెల్గటూర్ : ఆటో ఢీకొని రెండేళ్ల బాలుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపేటలో కొత్తపెల్లి విజయ్‌కుమార్ అనే వ్యక్తి కూలీ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం తాను నివాసం ఉండే వీధికి జగిత్యాలకు చెందిన సిరిగిరి రాజు అనే వ్యాపారి ఓ ట్రాలీ ఆటోలో కుర్చీలు అమ్ముకుంటూ వచ్చాడు. తిరిగివెళ్లే ప్రయత్నంలో రాజు ట్రాలీ ఆటోను వెనకకు పోనిచ్చాడు. వెనక భాగంలో ఉన్న విజయ్‌కుమార్ కొడుకు నితిన్‌కు ట్రాలీ తాకడంతో కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో బాలుడి తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానిక యువకులు ధర్మారంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించిందని వెంటనే కరీంనగర్ తరలించాలని వైద్యులు సూచించడంతో అంబులెన్స్‌లో కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యలోనే బాలుడు చనిపోయాడు. డ్రైవర్ రాజు ట్రాలీ ఆటోను నిర్లక్ష్యంగా నడిపడం వల్లే బాలుడి ప్రాణం పోయిందనీ, అతడిపై చర్యలు తీసుకోవాలని తండ్రి విజయ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సబ్బండ వర్ణాల అభివృద్ధే ధ్యేయం

- రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- సదాశివపల్లిలో ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘానికి భూమిపూజ


యాదవ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్ రూరల్: సబ్బండ వర్ణాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర సర్కారు పని చేస్తున్నదని సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మానకొండూర్ మండలం సదాశివపల్లిలో సర్పంచ్ మాచెర్ల లక్ష్మీ-తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం భవనానికి భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు. రసమయి మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అన్ని కులాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రణాళికలు రచిస్తూ, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా యాదవుల కోసం రూ.3 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. గ్రామంలో మహిళా భవనం, రెడ్డి సంఘం, మున్నూరు కాపు సంఘాలకు కూడా త్వరలో భూమి పూజ చేస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇవ్వని పనులను కూడా చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రైతులకు 24 గంటల కరెంటు, సాగు నీరు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే మూడు నెలల్లో ఇంటింటికి తాగునీరు కూడా అందించనున్నట్లు చెప్పారు. చరిత్ర పుటల్లో సదాశివపల్లి నిలిచిపోతుందన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికి, పూలమాలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన గ్రామ దళిత కాలనీలో పర్యటించారు. కాలనీవాసులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసురాగా, సావధానంగా విని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తుల తరపున టీఆర్‌ఎస్ నాయకుడు నామాల శ్రీనివాస్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, ఏఎంసీ చైర్మన్ మల్లగల్ల నగేశ్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రామంచ గోపాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు కూన శంకర్, ఉప సర్పంచ్ సింగిరెడ్డి ముత్యంరెడ్డి, టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆకుల దేవదాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొన్నంది కిషన్, ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ జనార్దన్, ఈజీఎస్ జేఈ సత్యప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, అన్నారం ఎంపీటీసీ సభ్యుడు పప్పు మల్లేశం, కొండపల్కల రైతు సమన్వయ సమితి కన్వీనర్ కడారి ప్రభాకర్, వెల్డి టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పప్పు మొండయ్య, ముత్తునూరి కొమురయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు మొగిలి రాజు, ఉపాధ్యాయుడు వంగ మల్లేశం, సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

37 మందిపై అనర్హత వేటు

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 37 మంది మూడేళ్ల వరకు ఎన్నికల్లో పాల్గొనకుండా ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చిందని ఎంపీడీవో సంధ్యారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల్లో ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసి, ఓటమి పాలైన 37 మంది తమ ఎన్నికల ఖర్చు వివరాలను ఇవ్వకపోవడంతో అనర్హత వేటు వేసినట్లు ఆమె పేర్కొన్నారు.

ఇద్దరు యువకులకు కౌన్సెలింగ్

సిరిసిల్లక్రైం: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖానా సమీపంలో అడ్డాలు వేసి, దారిన వెళ్లే యువతులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్న ఇద్దరు యువకులను పోలీస్ షీటీం సభ్యులు పట్టుకున్నారు. సిరిసిల్ల మండలం పెద్దబోనాలకు చెందిన సదరు యువకులను ఠాణాకు తరలించి, షీటీం ఎస్ఐ మురళీ కౌన్సెలింగ్ నిర్వహించారు. మరోసారి ఇలాంటి ఆకతాయి చర్యలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

జ్యోతినగర్: భీమునిపట్నం చిలుకలయ్యగుడి(సీతారామచంద్ర స్వామి) వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 7వ తేదీ దాకా ఉత్సవాలు కొనసాగుతాయని అర్చకుడు గోవర్ధన సీతారామాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెప్యాల రామారావు, కమిటీ సభ్యులు కేశవరావు, మాధవరావు, వెంకటరామారావు, చెప్యాల శరత్‌రావు, సతీశ్‌రావు, రావికంటి ఈశ్వర్, శ్రీరామరావు, విఠల్‌రావు, సత్యనారాయణరావు ఉన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలకు చెక్

- ఎస్ఐ వంశీకృష్ణ
- పారువెల్లలో గ్రామస్తులతో సమావేశం


మాట్లాడుతున్న ఎస్ఐ వంశీకృష్ణ

గన్నేరువరం: సీసీ కెమెరాలతో నేరాలకు చెక్ పెట్టవచ్చని ఎస్ఐ వంశీకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని పారువెల్లలో సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించగా, ఆయన తహసీల్దార్ జయంత్‌తో కలిసి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి దోపిడీ, దొంగతనాలు జరగకుండా నేరస్తులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు తోడ్పడుతాయన్నారు. ప్రధాన కూడలిలో, రహదారుల వెంట సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులందరూ ముందుకు రావాలని కోరారు. అలాగే, భూమి లేని దళితులకు మూడెకరాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తహసీల్దార్ పేర్కొన్నారు. అంతకుముందు మూడెకరాల భూపంపిణీ కోసం తహసీల్దార్ జినుక జయంత్ గ్రామంలోని భూముల పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, వివిధ రైతులకు చెందిన 26 ఎకరాల భూమిని పరిశీలించామనీ, ఈ భూముల్లో నీటి సదుపాయం, సాగుకు యోగ్యంగా ఉన్నాయా? అని అంశాలను తెలుసుకున్నామన్నారు. త్వరలో వీటిపై నిర్ణయం తీసుకొని, 26న అర్హులైన వారికి పట్టాలు పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. జిల్లా నాయకుడు అలువాల కోటి, ఉప సర్పంచ్ లింగంపెల్లి వనజ, శ్రీనివాస్, తీగల మోహన్‌రెడ్డి, సంగు దేవయ్య, నీలగిరి, కేకే స్వామిరెడ్డి, మల్లేశం, రాజు, వార్డు సభ్యులు, గిర్దావర్ గడ్డం శంకర్, వీఆర్వో చంద్రశేఖర్, ఎల్లయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జడ్పీ సభ్యురాలు సంధ్యారాణి


మహిళా ఫుట్‌బాల్ జట్టు, సెలక్షన్ కమిటీ సభ్యులు

మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు

రామగుండంరూరల్: రామగుండం పట్టణంలోని రామశక్తి క్రీడామైదానంలో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ నెల 9వతేదీ నుంచి 12వ తేదీ వరకు నిజామాబాద్‌లో జరగనున్న తెలంగాణ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల కోసం కరీంనగర్ మహిళా ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందుల పోచం, సెక్రెటరీ డీ గణపతి, వైస్ ప్రెసిడెంట్ నాయుడు, కోశాధికారి సామల సత్యనారాయణ, జడ్పీ సభ్యురాలు కందుల సంధ్యారాణి, సభ్యులు బీ శ్రీనివాస్, నర్సింగ్, శివ, వసీంఅలీ, అన్వేశ్, చాంద్‌పాషా, పీఈటీ నక్క శ్రీనివాస్, చిలుక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

8న కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశం

జ్యోతినగర్: ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 8న ఎన్టీపీసీలోని సాయి సేవా సమితి సామాజిక భవనంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం ఎన్టీపీసీలో కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పాటు చేసి, విలేకరులతో మాట్లాడారు. కార్మికుల సమస్యలపై ఇప్పటి దాకా ఐదుసార్లు యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. చివరగా 2014 ఆగస్టు 15తో చేసుకున్న ఒప్పంద కాలపరిమితి వచ్చే ఆగస్టుతో గడువు ముగియనుందని తెలిపారు. యాజమాన్యానికి చార్టర్ ఆఫ్ డిమాండ్లను అందజేస్తామన్నారు. పెండింగ్ సమస్యలపై చర్చిస్తామని పేర్కొన్నారు.

బస్సుపై దాడి చేసిన నిందితుల అరెస్ట్

అబిడ్స్, నమస్తే తెలంగాణ: ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై దాడి చేసి టికెట్ డబ్బులను లాక్కొని పరారైన ముగ్గురిని అబిడ్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారు దోచుకున్న మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ జీ భిక్షంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ గంగారాం, అదనపు ఇన్‌స్పెక్టర్ ఎన్. మోహన్‌రావుతో కలిసి, వివరాలను వెల్లడించారు. వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గత నెల 28న తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి వేములవాడ వెళ్తుండగా, బషీర్‌బాగ్‌లోని నిజాం పీజీ న్యాయ కళాశాల సమీపంలో మద్యం తాగి కారులో వెళ్తున్న ముగ్గురు తమ వాహనానికి సైడ్ ఇవ్వలేదంటూ వాదనకు దిగారు. కారును బస్సుకు అడ్డంగా నిలిపి డ్రైవర్ జే రత్నాకర్‌రెడ్డిని చితకబాదారు. భయాందోళనకు గురైన డ్రైవర్ పరారయ్యాడు. కండక్టర్ జీ రవీందర్‌ను కొట్టి అతడి వద్ద ఉన్న రూ.9,496 లాక్కుని పరారయ్యారు. అక్కడి నుంచి కారులో అబిడ్స్, మంగళ్‌హాట్, ఆసిఫ్‌నగర్, రాజేంద్రనగర్, బహదూర్‌పురా, హుమాయూన్‌నగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో తిరిగారు. ఆర్టీసీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అబిడ్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని సీసీ కెమెరాలను పరిశీలించగా జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 36లో వారి కారు నెంబర్ (ఏపీ26బీ9359)ను గుర్తించారు. కారు యజమాని మహ్మద్ ఇలియాస్‌గా గుర్తించారు. ఇలియాస్‌ను వాకబు చేయగా తన కారును రాంకోఠి ప్రాంతానికి చెందిన మహ్మద్ సర్ఫరాజుద్దీన్‌ఖాన్, మల్లేపల్లికి చెందిన మహ్మద్ ముక్తదర్, సర్దార్‌బాగ్‌కు చెందిన షబ్బర్ హుస్సేన్ తీసుకుపోయినట్లు చెప్పాడు. ముగ్గురిని అరెస్ట్ చేసి, నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిని పట్టుకునేందుకు రెండు వందల సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించారని ఏసీపీ జీ భిక్షంరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రశంసించారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

- అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- మార్చిలోగా ఇంటింటికీ తాగునీరు
- రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సీసీ రోడ్లు, పలు కుల సంఘాల భవనాలు, వైకుంఠధామం నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మార్చిలోగా ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీరందిస్తామన్నారు. వరద కాలువ ద్వారా మండలంలోని గ్రామాలకు తాగునీరందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మీరు వేసిన ఓట్లతోనే ఎమ్మెల్యేగా మీ ముందు ఉన్నాననీ, ఎప్పటికీ సేవకుడిగా ఉంటానన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం పలు సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించగా సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులను పలు కుల సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద ప్రేమలత, ఎంపీడీఓ పవన్‌కుమార్, ఏఈలు తిరుపతి, కృష్ణస్వామి, సర్పంచ్ పుప్పాల కనుకయ్య, ఎంపీటీసీ వరుకోలు సతీశ్, నాయకులు ఎల్ల జోగిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఉల్లింగుల ఏకానందం, మాతంగి లక్ష్మణ్, ముప్పిడి హర్షవర్ధన్‌రెడ్డి, రావుల రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, చిందం చంద్రమౌళి, యాళ్ల మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తిరుపతి, మురహరి రెడ్డి, ముంజ శ్రీనివాస్, ర్యావ రాజు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్: ముదిరాజ్ సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రసమయి



గన్నేరువరంరూరల్: సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

చెరువుల పునరుద్ధరణే కేసీఆర్ లక్ష్యం

గన్నేరువరం రూరల్: తెలంగాణలోని ప్రతీ చెరువును పునరుద్ధరించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని చీమలకుంటపల్లిలో గల నారప్ప కుంట, తుమ్మల కుంట, మాదిగొల్ల కుంటల మరమ్మతులకు రూ. 51 లక్షలు మంజూరు కాగా బుధవారం ఎమ్మెల్యే పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని చెరువులు, కుంటలకు మహర్దశ వచ్చిందన్నారు. పూడికతీత పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

గన్నేరువరం రూరల్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని హన్మాజీపల్లి గ్రామానికి చెందిన లింగాల బాల్‌రెడ్డికి రూ. 5 వేలు, పారువెల్లకు చెందిన జీ.వేణుకు రూ. 12 వేలు సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయం మంజూరైంది. కాగా చీమలకుంటపల్లిలో బుధవారం ఎమ్మెల్యే బాధితులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఏఎంసీ చైర్మన్ దేవ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల మల్లారెడ్డి, సర్పంచులు కుసుంబ నవీన, సుధగోని మల్లేశం, బొజ్జ కనుకయ్య, బద్దం తిరుపతిరెడ్డి, మాడుగుల రవీందర్, నాయకులు అలువాల కోటి, కొర్వి తిరుపతి, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కర్ర కొమురయ్య, తాళ్లపెల్లి అనిల్ గౌడ్, అటికం రవి గౌడ్, రైతు సంఘం నాయకులు దానవేని లక్ష్మయ్య, గాదె నర్సయ్య, ఉపసర్పంచ్ తుమ్మ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

మానకొండూర్ రూరల్: పోచంపల్లిలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. 86 ఆవులు, 122 బర్రెలకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశువైద్య సిబ్బంది తెలిపారు. ఐఎస్‌ఏ అభిషేక్‌రెడ్డి, విజయలక్ష్మి, జేవీఓ జమీర్, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన


మానకొండూర్ రూరల్: ఈదులగట్టెపల్లిలో బుధవారం సీఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బహిరంగ ప్రదేశంలో మద్యం తాగవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఈవ్‌టీజింగ్, సీసీ కెమెరాల ఆవశ్యకత, అపరిచిత వ్యక్తులు గ్రామంలో సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలనీ, గుట్కా, మట్కా, మద్యంకు యువత దూరంగా ఉండాలని సూచించారు. పోలీసులు కనకచంద్రం, వెంకటేశంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

శంకరపట్నం: మండలంలో గురువారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మంత్రి, ఎంపీకి శుభాకాంక్షలు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ : ఎల్ఎండీలోని అతిథి గృహంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్, కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌లకు బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎల్ఎండీలో నీటి విడుదలకు మంత్రి, ఎంపీ రాగా వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్ల జోగిరెడ్డి, నాయకులు ఉల్లెంగుల ఏకానందం, విజయభాస్కర్‌రెడ్డి, మాతంగి లక్ష్మణ్, పొన్నాల సంపత్, కొత్త తిరుపతిరెడ్డి, పలు మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ శ్రేణులు, ఎస్సారెస్పీ అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.



మంత్రి, ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టీఆర్ఎస్ నాయకులు



నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

- అలరించిన వీడ్కోలు హంగామా
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మానకొండూర్ రూరల్: మండలంలోని పోచంపల్లి 'ఆదర్శ' పాఠశాలలో బుధవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని క్రమశిక్షణ, పట్టుదలతో సాధించాలని పిలుపునిచ్చారు. సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని

సీఐకి సన్మానం

మానకొండూర్: మానకొండూర్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన బిల్లా కోటేశ్వర్‌ను మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఉదయం ఆలయానికి దర్శనానికి వచ్చిన సీఐకి సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వామన కిషన్‌శర్మ, రాజశేఖరశర్మ, సతీష్, రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు గంప రాజేందర్, రామకృష్ణ, గ్రామస్తులు వంగల సత్యం, గోపాల్, బుర్ర శ్రీనివాస్, గుర్రం కిరణ్‌గౌడ్, పుప్పాల శ్రావణ్, పోచంపల్లి కిట్టు, తదితరులున్నారు.

మానకొండూర్: మానకొండూర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన బిల్లా కోటేశ్వర్‌ను వివిధ సంఘాల నాయకులు బుధవారం పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో టీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పారునంది కిషన్, రజక సంఘం నాయకుడు ముత్యంనూరి కొమురయ్య, చెంజర్ల ఉపసర్పంచ్ ఎండీ గౌస్ ఉన్నారు.



సీఐని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు

సమస్యలుంటే నేరుగా సంప్రదించాలి

శంకరపట్నం: మండల ప్రజలు సమస్యలుంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని ఎస్ఐ ఎల్లయ్యగౌడ్ కోరారు. పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు. నేరాలు, సంఘ విద్రోహాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలు, బస్టాపుల్లో యువతులు, విద్యార్థినులను ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిలకు అరదండాలు తప్పవని హెచ్చరించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుట్కా, గుడుంబా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలను ఓ కంట కనిపెడుతూనే ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఏఎస్ఐగా పదోన్నతి పొందిన ఫయాజొద్దీన్‌ను ఎస్ఐ అభినందించారు. హెడ్ కానిస్టేబుల్ జయశంకర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ ఎల్లయ్యగౌడ్

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు అదుపులోకి వస్తున్నట్లు ఎస్ఐ ఎల్లయ్యగౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన అర్కండ్ల గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సీపీ కమలాసన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'నేను సైతం' కార్యక్రమానికి గ్రామాల్లో విశేష ఆదరణ లభిస్తున్నట్లు తెలిపారు. మండలంలో మిగిలిన గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఉపసర్పంచ్ చేర్ల శ్రీనివాస్, పోలీసు సిబ్బంది భూమయ్య, అనిల్, నాయకుడు సారయ్య, గ్రామస్తులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్
- అర్కండ్లలో ఘన స్వాగతం

శంకరపట్నం: గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. బుధవారం ఉదయం జిల్లా కేంద్రం నుంచి అర్కండ్ల మీదుగా వీణవంక మండలానికి వెళ్తుండగా శంకరపట్నం మండలం అర్కండ్లలో గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి కారు దిగి గ్రామస్తులతో మాట్లాడారు. ఉప సర్పంచ్ చేర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం మంత్రికి అందజేశారు. 'గ్రామంలో సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తా..' అని మంత్రి అడుగగా గ్రామంలో తాగునీటి బావి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విన్నవించారు. వాగుపై చెక్ డ్యాం నిర్మిస్తే తాగు, సాగు నీటి కష్టాలు తీరుతాయని తెలిపారు. ప్రస్తుతం ఎస్సారెస్పీ నీటిని వదులుతున్నందున కేశవపట్నం ఎస్కేప్ నుంచి నీటిని వదిలితే తమ గ్రామంతో పాటు కన్నాపూర్, ధర్మారం, గద్దపాక, తదితర గ్రామాల ప్రజల తాగునీటి సమస్య తీరుతుందని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వీణవంక వెళ్లారు. ఆయన వెంట ఎంపీ బీ వినోద్‌కుమార్ ఉన్నారు.



గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి ఈటల రాజేందర్

అనుమానితులను ప్రశ్నించాలి

- సీపీ కమలాసన్‌రెడ్డి
- సుభాష్‌నగర్‌లో కార్డెన్ అండ్ సెర్చ్

కరీంనగర్ క్రైం : కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సదరు కాలనీ వాసులు ప్రశ్నించాలని సీపీ కమలాసన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో బుధవారం పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 5 నుంచి 8 గంటల వరకు పోలీసులు అనుమానాస్పద ప్రాంతాలు, ఇళ్లలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సీపీ కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్తమైనట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహణలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి రాకపోవడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. పోలీసులు ముందస్తుగా తీసుకున్న చర్యల ఫలితంగా నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని తెలిపారు. స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా అన్ని వర్గాల ప్రజల సౌకర్యార్థం పోలీస్‌శాఖ హ్యాక్ ఐ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. అక్రమ, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి సమాచారం అందించేవారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, గడువు తీరిన వంట నూనె, చాక్లెట్లు, గుట్కా పొట్లాలను స్వాధీనం చేసుకున్నారు. 50 మందికి పైగా కాలనీవాసులు హ్యాక్ ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు.



పట్టుకున్న వాహనాలు



మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి

సీపీ అభినందనలు

'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా సుభాష్‌నగర్‌లో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు కాలనీవాసులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కార్పొరేటర్ గంట శ్రీనివాస్, విశ్రాంత ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దవుడ రాములు, మల్లేశ్‌గౌడ్, వెంకట్‌రంగు, రాజ్‌కుమార్, కొమురయ్య, రాజునాయక్, రంగు శ్రీనివాస్‌లు ముందుకు రాగా సీపీ అభినందించారు. వారం రోజుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్లు విజయ్‌కుమార్, మహేశ్‌గౌడ్, శ్రీనివాసరావు, కిరణ్, ఆర్‌ఐలు జానీమియా, మల్లేశం, పోలీసులు పాల్గొన్నారు.

జేఆర్‌ఎఫ్‌కు విద్యార్థి ఎంపిక

కలెక్టరేట్: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నెట్ పరీక్ష(జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్)కు ఎస్సారార్ కళాశాల ఎంఏ తెలుగు విద్యార్థి నరేశ్ ఎంపికైనట్లు కళాశాల తెలుగు విభాగం అధిపతి డాక్టర్ కె మల్లారెడ్డి తెలిపారు. గత నవంబర్‌లో నిర్వహించిన పరీక్షలో నరేశ్ మంచి మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. నరేశ్‌కు నెలకు రూ.32,500 చొప్పున మూడేళ్లు, ఎస్ఆర్ఎఫ్ కింద నెలకు రూ.35750 చొప్పున ఏడాది పాటు ఇస్తారని తెలిపారు. నరేశ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ నితిన్, అధ్యాపకులు అభినందించారు.

క్రీడాకారిణికి అభినందనలు

కరీంనగర్ స్పోర్ట్స్: హర్యాణాలో ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి అంబాల హేమను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, కరీంనగర్ ఎంపీ బి వినోద్‌కుమార్‌లు బుధవారం అభినందించారు. బాక్సింగ్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సి జయరామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం వీరస్వామి, తదితరులున్నారు.



హేమను అభినందిస్తున్న మంత్రి ఈటల



మాట్లాడుతున్న ఏసీపీ ఉషారాణి

'నేను సైతం'కు విశేష స్పందన

- కరీంనగర్ రూరల్ ఏసీపీ ఉషారాణి

మానకొండూర్ రూరల్: 'నేను సైతం' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నదని కరీంనగర్ రూరల్ ఏసీపీ ఉషారాణి అన్నారు. మానకొండూర్ మండలం వన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ఆమె ప్రారంభించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వన్నారం చిన్న గ్రామం అయినప్పటికీ సీసీ కెమెరాల ఏర్పాటు గ్రామస్తులు ముందుకు వచ్చారనీ, మిగితా గ్రామాల ప్రజలు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ బిల్లా కోటేశ్వర్, సర్పంచ్ బాకారపు శ్రీనివాస్, ఉప సర్పంచ్ తిరుపతి, టీఆర్ఎస్ నాయకుడు వంశీధర్‌రావు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.

మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. వ్యాపార లావాదేవీలకు అనుకూలం కాదు.

కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణంచేసే అవకాశ ముంటుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్‌అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అనుకోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యులనుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడులనుంచిఅనుకోనిలాభంవస్తుంది.

తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్నపనులుపూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదేశీ యానానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

వృశ్చికం: ప్రయాణంచేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యాల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్రలేమి కార ణంగా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగాఉంటుంది. మి త్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.

ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్య పూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవసరమైన చిక్కుల్లోఇరుక్కునే అవకాశముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పోతాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.

కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలుఉంటాయి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మతకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామికి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుంటుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి


చుక్క నీరూ వృథా చేయద్దు

- రైతులు పొదుపుగా వాడుకోవాలి
- మంత్రి ఈటల రాజేందర్
- ఎల్ఎండీ నుంచి దిగువకు నీటి విడుదల



ఎల్ఎండీ ఆనకట్టపై మంత్రి ఈటల, ఎంపీ వినోద్, ఎమ్మెల్యేలు, జడ్పీ అధ్యక్షురాలు తదితరులు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ : ఎల్ఎండీ నుంచి దిగువకు విడుదలయ్యే నీటిలో ఒక్క చుక్కనూ రైతులు వృథా చేయవద్దని రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ కోరారు. మండలంలోని ఎల్ఎండీ కాలనీ హెడ్ రెగ్యులేటరీ వద్ద మంత్రి ఈటలతోపాటు ఎంపీ వినోద్ కుమార్, జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు కలిసి రిజర్వాయర్ నుంచి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్సారెస్పీలో సరిపడా నీరు లేనప్పటికీ, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు కోరడంతో నీటి విడుదలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అంగీకరించారని తెలిపారు. ఎస్సారెస్పీ, ఎల్ఎండీ రిజర్వాయర్లలో ఆశించిన స్థాయిలో నీరు లేదనీ, రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఖరీఫ్ పంట చేతికొచ్చే



దిగువకు వెళ్తున్న నీరు

సమయంలో దోమపోటుతో రైతులు తీవ్రంగా నష్టపోయారనీ, కనీసం రెండవ పంటకైనా నీటిని ఇచ్చి రైతులను ఆదుకోవాలని సీఎంను కోరినట్లు తెలిపారు. రైతుల కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్న ముఖ్యమంత్రి, ఇందుకు వెంటనే ఒప్పుకున్నారని పేర్కొన్నారు. మొదటిసారిగా మంజీరా, సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టుల నుంచి ఎస్సారెస్పీకి నీటిని తరలించినట్లు చెప్పారు. మొదటి ఆయకట్టు రైతులు చివరి ఆయకట్టు రైతులకు నీరందేలా సహకరించాలని కోరారు. ఎల్ఎండీ ఎగువన నాలుగున్నర లక్షలు, దిగువన లక్షా 65వేల ఎకరాల ఆయకట్టుకు నీటిని అందిస్తున్నామని వెల్లడించారు. ఎస్సారెస్పీ నుంచి గతనెల 25 నుంచి నీటిని విడుదల చేయగా, ఎల్ఎండీ నుంచి దిగువకు బుధవారం నుంచి విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. నీటిని ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో విడుదల చేస్తున్నందున రైతులు పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఎల్ఎండీ నుంచి డీబీఎం-24 వరకు నీటిని అందిస్తామనీ, వరంగల్ ప్రజలకు తాగునీరు మాత్రమే అందించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని రైతులు అర్థం చేసుకోవాలనీ, నీటిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వృథా చేయవద్దని కోరారు. కాకతీయ కాలువపై నీటి సరఫరా విషయంలో పడక్బందీగా ఉండేందుకు కలెక్టర్లు, పోలీసు, ఎస్సారెస్పీ, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ చీఫ్ ఇంజినీర్ శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎస్సారెస్పీ జీవీసీ-4 ఎస్ఈ శ్రవన్‌కుమార్, ఈఈ శ్రీనివాస్, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు చొల్లేటి కిషన్‌తోపాటు కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటీ అధ్యాపకురాలు శ్రీలతకు డాక్టరేట్



ఏ శ్రీలత

కరీంనగర్‌రూరల్ : కాకతీయ యూనివర్సిటీ లోని లా విభాగంలో పరిశోధకురాలు ఏ శ్రీలతకు కేయూ నుంచి డాక్టరేట్ పొందినట్లు ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌జీ సంగశెట్టి తెలిపారు. బైపాస్‌లోని ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకురాలిగా పని చేస్తున్న శ్రీలత 'ఇంప్లిమెంటేషన్ ఆఫ్ లేబర్ వెల్ఫేర్ లెజిస్లేషన్ ఏ స్టడీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెట్, కరీంనగర్' అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథానికి గాను డాక్టరేట్ పొందినట్లు చెప్పారు. శ్రీలతను కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్, డీన్ డాక్టర్ నాగేంద్ర సింగ్, పాలనాధికారి ఎన్ రాధాకృష్ణ, ఎంబీఏ విభాగాధిపతి ప్రవీణ్ ఉన్నారు.



వంతెనపై ఏర్పాటు చేసిన పూల కుండీలు

కలర్ పూల్..

అల్గునూర్ మానేరు వంతెన కలర్‌ఫుల్‌గా కనిపిస్తున్నది. మూడో విడత హరితహారం కార్యక్రమం ప్రారంభానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన సందర్భంగా బ్రిడ్జిపై పలురకాల పూల మొక్కలను ఏర్పాటు చేశారు. అవి ప్రస్తుతం రంగురంగుల పూలతో అలరిస్తున్నాయి. వంతెనపైనుంచి వెళ్లేవారికి ఆహ్లాదం పంచుతున్నాయి. **- కరీంనగర్ ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ**





సెలవులో కలెక్టర్

- స్వగ్రామానికి వెళ్లిన సర్ఫరాజ్
- అదనపు బాధ్యతలు స్వీకరించిన జగిత్యాల కలెక్టర్ ఏ శరత్

కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ : కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ బుధవారం నుంచి ఈనెల 12 వరకు సెలవు తీసుకున్నారు. వ్యక్తిగత కారణాల రీత్యా తన స్వంత రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోకు వెళ్లారు. ఈ నెల 12 వరకు ఇన్‌చార్జి కలెక్టర్‌గా జగిత్యాల కలెక్టర్ ఏ శరత్ బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు.